8లో...

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం




# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 14, జనవరి 2024 16 పేజీలు


# సంబురాల సంక్రాంతి



2 లో..

## నేడు భోగి.. రేపు సంక్రాంతి
## తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి

నల్లగొండ, ప్రభాతవార్త: సాధారణంగా పండుగలంటే ప్రతీ ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు... అయితే సంక్రాంతి పండుగకు ఒక ప్రత్యేకత ఉంది... చిన్నారుల నుంచి పెద్దవారి వరకు ఎంతో కష్టపడి చేసుకునే పండుగ సంక్రాంతి... ఈ పండుగ అంటే గుర్తుకొచ్చేది రంగ వల్లులు... గొబ్బెమ్మలు... భోగిపండ్లు.. భోగి మంటలు... కోడిపందేలు... డూడూ బసవన్నలు... గాలిపటాలు... పిండివంటలు... పంటలు పూర్తై ఇంటికి వచ్చే ధాన్యపు రాశులు... పండుగకు ముందు పది రోజుల ముందు నుంచే ఇళ్ల ముందు రకరకాల ముగ్గులతో అమ్మాయిలు ఒకరితో ఒకరు పోటీలు పడుతుంటారు.. అందులో అందమైన గొబ్బెమ్మలను అలంకరిసేత్తరు. దీంతో పండుగ కళ ఉట్టిపడుతుంటుంది..

## కనిపించని సంక్రాంతి సందడి



మారుతున్న ప్రజల జీవన విధానం
..........
వినిపించని హరిదాసుల కీర్తనలు
..........
కనిపించని గంగిరెద్దుల




## యాదాద్రి దేవస్థానానికి భోగ్ గుర్తింపు

రాష్ట్రంలోని దేవాలయాల్లో తొలిసారిగా సర్టిఫికేట్‌ను పొందిన ఘనత
..........
సర్టిఫికేట్‌ను అందజేసిన ఎఫ్ఎస్ఎస్ఏఐ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమలవర్ధన్‌రావు ఐఏఎస్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) జాతీయ సర్టిఫికేట్ భోగ్ - బ్లిస్ ఫుల్ హైజీన్ ఆఫరింగ్ టు గాడ్ గుర్తింపు లభించిన సందర్భంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమలవర్ధన్‌రావు ఐఏఎస్ శనివారం ఆలయ అధికారులకు భోగ్ సర్టిఫికేట్‌ను

2 లో..



16లో...

ఫాస్ట్‌ట్యాగ్‌లో సరిపడ డబ్బులు లేక మొరాయించడంతో టోల్‌గేట్ వద్ద భారీగా వాహనాల
..........
లక్కారం, పంతంగి టోల్‌ప్లాజాలను సందర్శించి ట్రాఫిక్‌ను పరిశీలించిన సిపి సుదీర్‌బాబు
..........
రాకపోకలను సులభతరం చేసిన ఏసిపి మొగిలయ్య

### జాతీయ రహదారిపై
## భారీగా ట్రాఫిక్ జామ్..

చౌటుప్పల్, ప్రభాతవార్త : సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న సీమాంధ్రులు కుటుంబ సభ్యులతో కలిసి స్వస్థలాలకు వెళ్తున్న సందర్భంగా శనినివారం హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులతో కిటకిటలాడింది. కిలో మీటర్ల దూరం వాహనాలు పేరుకపోయాయి.

## అన్ని వివరాలను పూర్తిగా పరిశీలించాలి

16లో...



### అవసరమైతే డిక్లరేషన్ తీసుకోవాలి : కలెక్టర్

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త: ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లను పూర్తిగా పరిశీలించి సమర్పించిన వివిరలు సరిగా ఉంటేనే ఓటరు జాబితాలో నమోదు చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

# సంబురాల సంక్రాంతి

(మొదటి పేజీ తరువాయి..)

ఇక పండుగ రోజు పెద్ద పెద్ద ముగ్గులు వేసి అందులో గొబ్బెమ్మలు, ఇతరకాయగూరలు వేసి ప్రత్యేకంగా అలంకరించే ముగ్గులు చూపరులను ఆకట్టుకుంటాయి. పల్లె ప్రాంతాల్లో ఈ పండుగ కళ మరింత కనిపిస్తుంది... ఇళ్లకు కూతుర్లు, అల్లుళ్లు రాకలు, కొత్తబట్టలు హడావుడితో పండుగ అందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది.

**తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి**

తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి... ఈ పండుగ రోజుల్లో అందరి ఇళ్లు కొత్త అల్లుళ్లు, బంధుమిత్రులతో కళకళలాడుతుంటాయి. సంక్రాంతి అంటే సూర్యుడు మకరరాశిలో ప్రవేశిస్తాడు. మరక సంక్రమణం జరిగింది కనుక మకర సంక్రాంతి అని పిలుస్తారు. సంక్రాంతికి ముందు రోజు వచ్చే పండుగ భోగి.. తర్వాత వచ్చేది కరనుమ.. ఈ పండుగను హిందువులు వివిధ రాష్ట్రాల్లో పేర్లు వేరైనా పవిత్రంగా జరుపుకుంటారు. దీన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో సంక్రాంతి అని... తమిళనాడులో పొంగల్ అని పిలుసానతరు. ఈ పండుగ విశిష్ట ఏమిటంటే.. నెల రోజుల ముందుగానే పండుగ హడావుడి మొదలవుతుంది. ప్రతీ ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు స్వాగతం పలుకుతుంటాయి. వేకువజామున హరినామ కీర్తనలతో హరిదాసు నెలంతా వస్తూ ప్రజలను భక్తి మార్గంవైపు మరలుస్తాడు. గంగిరెద్దులు, కోడిపందాలు , ఎడ్ల పందాలు ఈ పండుగ సందర్భంగా ఉత్సాహంగా జరుపుకుంటారు. ఒక్కమాటలో చెప్పాలంటే మన సంప్రదాయం మొత్తం ఈ పండుగలో ప్రతిబింబిస్తుంది... భోగభాగ్యాల భోగి నాడు ఇంట్లో ఉన్న పాత సామాగ్రి, ఆవుపేడతో చేసిన పిడకలు మొదలైన వాటితో మంటలు వేసానతరు. వీటినే భోగి మంటలు అని పిలుసానతరు. ఇక మరో ప్రత్యేకత ఏమిటంటే బొమ్మల కొలువు... మన పూర్వీకుల సంప్రదాయం, వారు వాడిన వస్తువులను ఇప్పటి చిన్నపిల్లలు మర్చిపోకుండా ఉండాలనే ఉద్దేశంతోనే పలు రకాల బొమ్మలతో ఈ బొమ్మల కొలువును ఏర్పాటు చేసానతరు. ఇక చంటిపిల్లలు ఉన్న వారు వారికి తలపై రేగిపండ్లు పోసి వాటిని అందరికీ పంచుతారు. దీనినే బోగిపండ్లు అని కూడా అంటారు... ఇక సంక్రాంతి నాడు వేకువ జామునే లేచి స్నానాలు ఆచరించి ఆడపడుచులు ఇంటి ముందు ముగ్గువు వేస్తుంటారు. పెద్దవారు ఇంటికి తోరణాలు కడతారు. సేమియా పాయసం, గారెలు, బూరెలు మొదలైన ఇండివంటలను ఆరగించి పనివారికి, రజకులకు, క్షురకులకు, ఇంకా ఇంటి చుట్టుపక్కల వారికి వండుకున్న పిండివంటలను రుచి చూపిసానతరు. కొత్త అల్లుళ్లకు ఈ పండుగ మరీ ప్రత్యేకం. ఎక్కడున్నా భార్యతో కలిసి అత్తవారింటికి వెళ్లడం ఈ పండుగ ప్రత్యేకత. ఈ రోజును పితృతర్పణాలు సమర్పిసానతరు. ఈ పండుగ ఒక ఎత్తు అయితే దీనికి ముందు, వెనుక వచ్చే భోగి, కనుమ కూడా అంతే ప్రత్యేకతను కలిగి ఉంటుంది.

# కనిపించని సంక్రాంతి సందడి

**నేరేడుచర్లటౌన్ జనవరి 13 ప్రభాతవార్త**

హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, గృహాల ముందు రంగురంగుల రంగువల్లులు, ఘుమ ఘుమలాడే పిండివంటల వాసనలు, గతంలో స ంక్రాంతి పండుగ 10 రోజులు ముందే గ్రామసీమలలో సంతరించుకునేది. నేటి కంప్యూటర్, ఆధునిక జీవన విధానంలో పాశా ్చత్య సంస్కృతి, చిన్న కుటుంబాలు విస్తరించడం, విస్మరిస్తున్న కులవృత్తులతో మన సంస్కృతి సాంప్రదాయం, పండుగలు ప్రాధాన్యత కోల్పోతూ కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంటుంది. పండుగలు ప్రాధాన్యత గల రోజులు కేవలం టి.విల్లో, సామాజిక మాధ్యమాల్లో మాత్రమే కనిపిస్తూ నిజ జీవితంలో ఆచరణలో కనిపించడం లేదు. మనకు ఉన్న పండుగలలో సంక్రాంతికి ఒక విశిష్ట స్థానం ఉంది. గ్రామీణులు ఆనందంగా జరుపుకునే పెద్ద పండుగ. కుటుంబ సభ్యులంతా ఒక్కచోట చేరి ఆనందంగా గడిపే సంక్రాంతి. కొత్త అల్లుళ్లు, కూతు ళ్లు, కోడళ్లతో మనుమలు, మనుమరాళ్లతో సందడి సందడిగా సరదాగాసాగే సం క్రాంతి పండుగ వృత్తిరీత్యా సుదూర ప్రాంతాలలో జీవనం సాగిస్తూ కుటుంబ సభ్యు లు కలవలేకపోవడంతో గృహాలలో సైతం సంక్రాంతి సందడి కరువైంది. టి.విలు, సోషల్ మీడియా ప్రభావంతో సం క్రాంతి సెలవులు ప్రారంభమైనప్పటికీ విద్యార్థు లు, యువతీ, యువకులు గాలిపటాలు ఎగురవేసే పరిస్థితిలో లేరు. సంక్రాంతి అంటే సంక్రమణము, మనకు మొత్తం 12 రాసులున్నాయి. సూర్యుడు ఒక రాశి నుండి మరొక రాశికి మారడాన్ని సంక్రమణం అంటారు. మకర సంక్రమణం వరకు దక్షిణాయనం, దక్షిణానికి వెళ్లిన సూర్యుడు భూమధ్యరేఖను దాటి ఉత్తర దిశకు రావడం. ఉత్తరాయణం మకర సంక్రమణంలో ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. సూర్యుడు ధనరాశిలోకి ప్రవేశించగానే స ంక్రాంతి నెలగా చెపుతారు. మకరరాశి లోకి సూర్యుడు ప్రవేశించే రోజైన మకర సంక్రాంతి వరకు ముగ్గులు, గొబ్బెమ్మలతో వాకిళ్లను శోభాయమానంగా ఉంచుతారు. శ్రీహరి భక్తురాళ్లయిన గోపికలంతా ఒ కప్పుడు భూలోకవాసిఅని ప్రస్తుతం హరిసేవ కారణంగా ఆదిత్య మండలంలో ఉన్నారని తెలియజేయడానికే నేలమీద చుక్కలని ఆ చుక్కలన్నింటినీ కలిపి ముగ్గులను ఆ ముగ్గు మధ్య సూర్యుడిని గుర్తించేలా మధ్యగడిని కుంకుమతో నింపుతారు. ఆ చుక్కలు నక్షత్రాలకు సంకేతం. ఆ ముగ్గులో బియ్యపుపిండి, నవధాన్యాలు, రేగులు ఉంచుతారు. తద్వారా ధనరాసులతోతమ ముంగిళ్లు సదా సమృద్ధిగా ఉండాలని వాంఛిస్తారు. సంక్రాంతిని మూడు రోజులు చేసుకుంటారు. మొదటిరోజు భోగి,



రెండవరోజు సంక్రాంతి, మూడవ రోజు కనుమ, మొదటిరోజు భోగి మంటలు వేస్తారు. నవధాన్యాలు, రేగిపండ్లతో స్నానాలు చేస్తారు, నువ్వులతో చేసిన పులగం తింటారు. దేవుడికి నైవేద్యం పెడతారు. చిన్న పిల్లలకు భోగి పండ్లు పోస్తారు. దీనిని పెద్దలపండుగ అని కూడా అంటారు, చనిపోయిన వారికి భక్తితో వారికి ఇష్టమైన ప్రసాదాలు, దుస్తులుపెట్టి పూజిస్తారు. కనుమరోజు పశువులను పూజిస్తారు. ఆర్థిక పరిస్థితి, మారుతున్న జీవనవిధానం పండుగలు చేసుకునే తీరులో మార్పు లు వచ్చినా సంక్రాంతి కళ మాత్రం గ్రామీణ ప్రాంతాలలో కొంత మేరకు ప్రస్ఫుటమవుతుంది.

# రైతులకు ఒకేసారి రుణమాఫీకి కసరత్తు

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 13:**

గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు పంట రుణాలను ఒకేసారి మాఫీ చేస్తామని ఇచ్చిన భరోసాకు కసరత్తు జరుగుతుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం డిశెంబర్ 7వతేదీన కొలువుదీరింది. ఈ తేదీ వరకు వున్నటువంటి రు. 2లక్షల లోపు పంట రుణాలను పరిగణలోకి తీసుకొని మాఫీ చేసేయోచనలో వుంది. ఇప్పటికే కిందిస్థాయి అధికారులకు స్పష్టమైన గణాంకాల వివరాల సేకరణ సమర్పించాలని ఎస్ఎల్‌బీసీని ఆదేశించినట్లు తెలుస్తుంది. పంట రుణాలను ఎప్పటినుంచి పరిగణలోకి తీసుకుంటారనేదానిపై స్పష్టత రావాల్సి వుంది. మరోవైపు వివరాల సేకరణలో నిర్దేశించిన గడువులోపు నివేదికలు అందినయెడల ఏ తేదీనుండి మాఫీ చేయాలనే దానిపై క్లారిటీ వస్తుందని అధికారులు అంటున్నారు. బ్యాంకర్లు సమర్పించిన ప్రిలిమినరీ డేటా ప్రకారం రు. లక్ష లోపు పంటరుణాలే వున్నట్లు గుర్తించారు. ఈ మేరకు ఎనభైశాతం లెక్కల ప్రకారం సుమారు పంటరుణాలు రాష్ట్ర వ్యాప్తంగా 22వేల కోట్లని తెలుస్తుంది. అన్ని బ్యాంకులు పంటరుణాలను ప్రతి ఏటా లక్షలోపు ఇచ్చిన వాటిని తిరిగి రెన్యూవల్ చేస్తున్నాయి. రైతులపై వడ్డీ భారం పడకుండా ఒకేసారి కాకపోయిన రెండు దశల్లో పూర్తి చేయాలనే సంకల్పంతో వుంది. రుణమాఫీకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంద్వారా రెండు లక్షల లోపు క్రాప్ లోన్లు తీసుకున్న రైతులకు ప్రయోజనం చేకూరనుంది. బ్యాంకులద్వారా చెల్లించే రీతిలో రాష్ట్ర సర్కారు గ్యారంటీ ఇచ్చి ప్లాన్‌ను సిద్ధం చేయడానికి ముందుకు వెళ్లే ఆలోచనలో వుంది. ముందుగా రైతులకు రుణమాఫీ చెల్లించిన తర్వాత బ్యాంకులకు విడతల వారీగా ప్రభుత్వం జమచేయనుంది. ఇదేక్రమంలో ఎస్ఎల్‌బిసి ప్రకారం ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు చేయనుంది. ప్రభుత్వం, బ్యాంకుల లెక్కల ప్రకారం సుమారు 28వేల కోట్ల మేరకు రైతుల రుణమాఫీ చేయడానికి బడ్జెట్ అవసరముంది. నిధులకోసం ప్రాథమిక అంచనా ప్రకారం ప్రభుత్వం పంట రుణాల మాఫీపై దృష్టి కేంద్రీకరించింది. సీయం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించిన ప్రకారం క్రాఫ్ లోన్లు మాఫీ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్న విషయం తెలిసిందే. బ్యాంకులకు ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతిలో చెల్లించే విధంగా రాష్ట్ర ఖజానాని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంపై భారం పడకుండా ఇలాంటి ప్రక్రియను పూర్తి చేయడానికి అధ్యయనం జరుగుతున్నట్లు తెలుస్తుంది. బ్యాంకులు రైతులకు రుణమాఫీ సొమ్మును క్లియర్ చేసిన తరువాత అట్టి బకాయిలను నాలుగైదు ఏండ్లలో తిరిగి చెల్లించే విధంగా మార్గదర్శకాలు రూపొందించే అవకాశం వుంది. ప్రభుత్వం బ్యాంకులకు గ్యారంటీ ఇచ్చి రైతు రుణాలను మాఫీ చేయాలనే కోణంలో సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తుందని తెలుస్తుంది. ఇదిలావుండగా పంటరుణాల మాఫీలో రైతులలో నెలకొన్న సందేహాలను నివృత్తి చేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నికోణాల్లో సంపూర్ణన్యాయం రుణమాఫీ ద్వారా స్టేట్‌లెవల్ బ్యాంకర్ల కమిటీ ఏర్పాటు చేసి ప్రాథమిక అంచనాకు మార్చిలో జరగనున్న బడ్జెట్‌లో నిధులు సమకూర్చే అవకాశం వుంది. మరోవైపు సంక్రాంతి పండుగ సందర్భంగా రుణమాఫీ తీపికబురు ప్రకటన వెలువడుతుందని ఆనందోత్సవాల్లో వున్నారు.

# యాదాద్రి దేవస్థానానికి భోగ్ గుర్తింపు



(మొదటి పేజీ తరువాయి..)

అంతకు ముందు ఎఫ్ఎస్ఎస్ఏఐ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కమల వర్ధన్‌రావు ఐఏఎస్ స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చక బృందం స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డా.ఎం.సుమన్ కళ్యాణ్, జిల్లా ఫుడ్ సేఫ్టీ, ఆఫీసర్ స్వామి, అధికారులు ఉన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో తొలిసారిగా సర్టిఫికేట్‌ను పొందిన ఘనత దేశంలో 70 పైగా దేవాలయాలు ఈ సర్టిఫికేట్ కోసం ధరఖాస్తు చేసుకోగా, తొలిసారిగా రాష్ట్రంలో రెండు దేవాలయాలకు ఈ గుర్తింపు లభించింది. దేశంలో మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని వంటి ప్రముఖ దేవాలయాలకు మాత్రమే ఇప్పటి వరకు ఈ గుర్తింపు రాగా, తెలంగాణలో రెండు దేవాలయాలకు రావడం విశేషం. కేంద్రం నుండి వచ్చిన ప్రత్యేక ఆడిట్ బృందం, యాదాద్రి, వర్గల్ దేవాలయాలు సందర్శించి, నైవేద్యం, అన్నప్రసాదాల నాణ్యత కిచెన్ నిర్వహణ, ఆహారం తయారు చేసే విధానం, ఈ క్రమంలో పాటిస్తున్న శుచి, శుభ్రత అంశాలపై పరిశీలన చేసింది. ఫుడ్ సేఫ్టీ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించుకున్న కేంద్ర బృందం బోగ్ గుర్తింపుకు రిఫర్ చేసింది. ప్రోగ్రాం ప్రత్యేక నోడల్ అధికారిణిగా అడిషనల్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి ఆధ్వర్యంలోని బృందం యాదాద్రి, వర్గల్ దేవాలయాల్లో నైవేద్యం, అన్నప్రసాదాలు తయారు చేసే క్రమంలో అనుసరించాల్సిన నాణ్యత ప్రమాణాల గురించి అవగాహన కల్పించారు. శుభ్రత విషయంలో పాటించాల్సిన పద్ధతలు వివరించారు. దీంతో కేంద్ర బృందం జరిగిన ఫైనల్ ఆడిట్ అనంతరం రాష్ట్రంలోని రెండు దేవస్థానాలకు మొట్ట మొదటి సారిగా భోగ్ గుర్తింపు లభించింది.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం



**ఖమ్మం,జనవరి 13, ప్రభాతవార్త ః**

జర్నలిస్టుల సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని, శక్తి వంచన లేకుండా సమస్యల పరిష్కారం చేస్తానని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాకల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని వీడీయోస్ కాలనీలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం టీయుడబ్ల్యూజే (టీజెఎఫ్-143) యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ... తన చిరకాల వాంచ అయిన సీతారామ ప్రాజెక్టు నిర్మాణంను పూర్తి చేస్తానని చెప్పారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛ జీవితం అనుభవించేందుకు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జీతాయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, టెంజూ జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, జిల్లా సహాయ కార్యదర్శి జానీపాషా, జిల్లా బాధ్యులు అడపాల నాగేందర్, రామిశెట్టి విజేత, టౌన్ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షులు యలమంద జగదీష్, సాయి, కాపర్తి నరేంద్ర, ఉత్కంఠం శ్రీనివాస్, మంద మోహన్‌రావు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, పప్పుల వేణు, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి : సిపిఎం

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 13 ప్రభాతవార్త**

గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి అన్నారు. శనివారం సిపిఎం మండల కార్యదర్శి దొంతగాని పెద్దులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలకు ప్రజలు విరక్తి చెంది మార్పు కోరుతూ కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారన్నారు. గత నవంబర్‌లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా దృష్టి సారించి అమలు దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, తుమ్మల నర్సిరెడ్డి, కడతాల బిక్షం, కృష్ణ, నర్సింహా ,కృష్ణ, భిక్షపతి, కేసిరెడ్డి యాదవరెడ్డి, ఉప్పలపల్లి బాలక్రిష్ణ తదితరులున్నారు.



# బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్ఐ రాఘవేందర్


**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 13 ప్రభాతవార్త**



జ్గుగ్రామాల్లో బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రాఘవేందర్ హెచ్చరించారు. మండలంలోని లచ్చమ్మగూడెం, పుట్టపాక, సర్వేల్, శేరిగూడెం గ్రామాల్లో శనివారం ముమ్మరంగా మెరుపు దాడులు నిర్వహించి బెల్టు షాపులు నిర్వహించే వారి ఇండ్లను సోదాలు చేశారు. ఎవ్వరైనా బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. బెల్టు షాపు నిర్వాహకులకు మద్యం అమ్మిన వైన్ షాపు యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త:**



పిఆర్‌టియు తెలంగాణ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తిని భాస్కర్‌గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ బాదం బిక్షపతి, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్, వైస్ ప్రసిడెంట్ బుద్ద కృష్ణమూర్తి, చిట్యాల మండల శాఖ అధ్యక్షులు కార్యదర్శులు రెబల్ల శరత్, బండ విజయ్‌కుమార్, శాలిగౌరారం మండల శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు గరిశే అంజయ్య, పంతంగి కరుణాకర్‌గౌడ్, పోశం లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాముల వారి అక్షింతలు వితరణ

**చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త:** రాములవారి అక్షింతల వితరణ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో చేపట్టారు. శివాలయం, హనుమాన్ తదితర దేవాలయాలలో శుభ్రపరచి భక్తి శ్రద్ధలతో ప్రతి గడపగడపకు వెళ్లి రాముని వారి అక్షింతలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కన్నెబోయిన మహాలింగం, గుండాల నరేష్, ఎడ్ల మహాలింగం, దండబోయిన ఆనంద్, చొప్పరి లింగస్వామి, దామరోజు నాగరాజు, సుఖేందర్ చొప్పరి రాజు తదితరులు ఉన్నారు.



# నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు

**చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాలలో నేడు ముగ్గుల పోటీలు నిర్వహించ నున్నట్లు ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ తెలిపారు. ఐద్వా, డివైఎఫ్ఐ, యస్‌యఫ్ఐ చిట్యాల మండల కమిటీల ఆధ్వర్యంలో జరిపే ఈపోటీలు పట్టణ కేంద్రంలోని బొడ్రాయి బజార్‌లో జరుగుతాయని తెలిపారు. అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కొర్లపాడ్ టోల్‌గేట్ వద్ద కొనసాగుతున్న వాహనాల రద్దీ

**కేతేపల్లి, జనవరి 13, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలంలోని జాతీయ రహదారి 65పైన సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రద్దీ శుక్రవారం నుంచి కొనసాగుతున్నది. వాహనాల రాకపోకల క్రమబద్దీకరణ అవాంచనీయ సంఘటనలు జరగకుండా కొర్లపాడ్ టోల్‌గేట్ వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని కేతేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. సూర్యాపేట వైపుకు వెళ్ళే వాహనాలకు ఇబ్బంది కలుగకుండా టోల్‌గేట్‌లో ఒక వరుసను పెంచామని తెలిపారు. టోల్‌గేట్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా ఎప్పటికప్పుడు వాహనాలు వెళ్ళేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

# జనకుంట్ల వెంకటయ్య మృతి బాధాకరం

**-ఎమ్మెల్యే బాలు నాయక్**

**చింతపల్లి ప్రభాతవార్త:**



జనకుంట్ల వెంకటయ్య గత పది రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కిందపడి మృతి చెందడం బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం చాకలి శేరుపల్లి గ్రామంలో శనివారం దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మృతుని భార్యకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, స్థానిక సర్పంచ్ మల్లమ్మ జంగయ్య గౌడ్, జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి, మాజీ జెడ్పీటిసి జటావత్ హరినాయక్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, నరసింహారెడ్డి, కేశవాణి వెంకటేష్ గౌడ్, బుచ్చయ్య గౌడ్, జనుకుంటల్ భాష, సత్యనారాయణ, మాజీ ఎంపీపీ రవి నాయక్, సాయిరెడ్డి గూడెం సర్పంచ్ కేశవోని రవీందర్ గౌడ్, మద్దెల కొండల గౌడ్, కేశవోని శివ, బూడిద వెంకటయ్య, షేక్ ఆసిఫ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# అనుములలో అయోధ్య శ్రీరాముడి అక్షింతల వితరణ

**హాలియా, ప్రభాతవార్త. జూన్ 13:**



అయోధ్య రామమందిరం తీర్థ క్షేత్రం నుంచి వచ్చిన శ్రీరాముని అక్షింతలను అనుముల మండలం అనుమల గ్రామంలో శనివారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి సంప్రదాయ బద్ధంగా రాముడి అక్షింతలను భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో కట్ట సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్ పిల్లి చంద్రకళ అంజనేయులు, ప్రసాద్‌నాయక్, సైదులు, మిట్టపల్లి వాసులు, కుందూరు శ్యాంసుందర్‌రెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్, సింగారపు నగేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో వైభవంగా కూడారై ఉత్సవం

**హాలియా, ప్రభాతవార్త. జూన్ 13:**



హాలియా మున్సిపాలిటీలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శనివారం కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అష్టాక్షరి సహిత సుదర్శన నారసింహ మూల మంత్ర హోమం,మహాపూర్ణతిని వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇట్టి కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం, తిరుప్పావై సేవా కాలం జరిపారు. కార్యక్రమంలో గార్లపాటి శోభ, రాజేశ్వరీ, రాజ్యలక్ష్మి, జగతి, పూజారి వెంకటాచార్యులు, తిరుప్పావై భక్త బృందం పాల్గొన్నారు.

# ఇంటింటికీ అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణి

**నాంపల్లి,13జనవరి,ప్రభాతవార్త:**

నాంపల్లి మండలంలోని రాందాస్ తండా గ్రామంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధర్వంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలను ఇంటింటికి పంపిణి కార్యక్రమంలో భాగంగా శనివారం ముందుగా గ్రామం లోని అన్ని దేవాలయాలలో గ్రామ సర్పంచ్ మెగావత్ నీలారవి నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డిజె భక్తి పాటలతో గ్రామంలోని పుర వీధులలో ర్యాలి నిర్వహించారు.అనంతరం అయోధ్య శ్రీరామ మందిర అక్షింతలను, రామమందిర ఫోటో, కరపత్రాలను ఇంటింటికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అయోధ్యనుండి వచ్చిన శ్రీరాముని పూజిత అక్షింతలను ఇంటింటికి పంపిణి చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు ఈ శ్రీరాముని ఆశిస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా,సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ గురుస్వామి రాజా రాం, వార్డు మెంబర్‌లు బాలిజి, లచ్చిరాం సర్దార్, గోపాల్, జగన్, సునీత, హనుమంతు, పాండు,ట్రస్ట్ మండల ప్రముఖ్ కర్నాటి శ్రీహరి, శ్రీరామ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పెనయేలు సంస్థ సేవలు అభినందనీయం

**మునగాల, జనవరి 13 ప్రభాతవార్త**

మండలంలో అతి పెద్ద క్రైస్తవ సంఘంగా పేరుపొందిన పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ సుదర్శనం చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శని వారం మండల కేంద్రంలో నిర్వహించిన పెనయేలు కుటుంబ నూతన సంవత్సర వేడుకల్లో ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. నూతన సంవత్సరంలో క్రైస్తవులందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఆత్మీయంగా కూడా ఎదగాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ క్రైస్తవుల కొరకు అడిగిన సమస్యలను తీర్చేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో క్రైస్తవ భవన్ నిర్మాణానికి, క్రైస్తవుల స్మశానవాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి, రానున్న ఎన్నికల్లో మండలంలోని క్రైస్తవులకు కోఆప్షన్ పదవిన ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస నాయకులు నల్లపాటి శ్రీనివాస్, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య,



జడ్పీటీసి నల్లపాటి ప్రమీల, ఉప్పుల రజిత జానకిరెడ్డి, కాసర్ల కోటయ్య, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, రూఫస్ నాయక్, వేనేపల్లి వీరబాబు, శామ్యూల్‌సన్, ప్రవీణ్, రాజేష్, ప్రభాకర్ లూకా, సుధాకర్, ఉదయ్, యశ్రోన్, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.




## సేంద్రీయ పద్ధతిలో మిద్దె సాగులు

**కోదాడ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త**

మిద్దె తోటలను సేంద్రీయ పద్ధతిలో పెంచే విధానాలు, వివిధ రకాల కూరగాయల మొక్కలు, పండ్ల మొక్కలు, పూల మొక్కలు, పెంపకంలో మెళకువలు, మొక్కల పెంపకంలో వచ్చే సమస్యల పరిష్కార మార్గాలను, అనుభవాలను చర్చించుకునేందుకు సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్ సంస్థ ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు. శనివారం పట్టణ పరిధిలోని గుత్తా కరుణ ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో సభ్యులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మిద్దె సాగు మెళకువలు, సేంద్రీయ పద్ధతిలో కూరగాయల మొక్కలను పెంచి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. ఈ




కార్యక్రమంలో ఒరుగంటి రోజా, మంజుల, రమాదేవి, నాగుబండి జ్యోతి, కరుణ, షర్మిల, సంధ్య, శ్రీకల్పన, సత్య సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**అనంతగిరి, జనవరి 13 ప్రభాతవార్త**




ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పాలారం గ్రామ శివారులో పాలేరు వాగు నుండి అనంతగిరికి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్ కాసాని వెంకయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## నష్టపరిహారం చెల్లించాలని వినతి

**నడిగూడెం, జనవరి 13 ప్రభాతవార్త**



మీ చౌంగ్ తుఫాన్ కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయినందున పరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం పంపినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. అదే విధంగా టమాట, వంగ, బీర, బెండ తోటలు దెబ్బతిన్నాయన్నారు. కళ్లాల్లో ఉన్న మిర్చి తడిచి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. నష్టపోయిన ఆహార పంటలకు ఎకరానికి రూ. 20 వేలు, వాణిజ్య పంటలకు ఎకరానికి రూ. 40 వేలు పరిహారం చెల్లించాలని కోరారు. తుఫాన్ కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వీరాంజనేయులు కోరారు.

## ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక

**నడిగూడెం, జనవరి 13 ప్రభాతవార్త**



మండల ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాలను శనివారం ఎన్నుకున్నారు. ఆ సంఘాల జిల్లా ఇంచార్జి తురుగంటి అంజయ్య మాదిగ, అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నుకున్నారు. ఎంఎస్‌పి మండల పార్టీ అధ్యక్షుడిగా చాకిరాల గ్రామానికి చెందిన మిట్టగణుపుల మోష వరుసగా రెండవసారి ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించే పోరాటంలో ఉద్యమిస్తామన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, మండలంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ బలోపేతానికి తోడ్పడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డేపల్లి కోటేశ్వరరావు, దున్నా రాజు, నూకపంగు గురవయ్య, ఏపూరి సుధీర్, పందిటి నవీన్, క్రాంతికుమార్, వంశీ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## అక్షింతల వితరణ

**అనంతగిరి, జనవరి 13 ప్రభాతవార్త**



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో అయోధ్య రామాలయం నుండి తీసుకువచ్చిన అక్షింతలను గడప గడపకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాటా ్లడుతూ ఈ నెల 22న అయోధ్యలో నిర్మించిన రామాలయ ప్రారంభోత్సవం స ందర్భంగా అక్షింతల కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, పగిడి రామారావు, దాములూరి సత్యనారాయణ పార్వతి, గద్దె శ్రీనివాసరావు, చుండూరు మురళి, వంగవీటి శ్రీనివాసరావు, వల్లభనేని బ్రహ్మం, బొర్రా నవీన్, గోపి, బుడిగ శ్రీకాంత్, చుండూరు రజిని, పగిడి రాణి, గద్దె సరళ, వంగవీటి కళావతి, సీతమ్మ, బుర్ర పెద్ద వెంకటేశ్వర్లు, వీరబాబు, గ్రామ పెద్దలు, రామ భక్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా కఊవైగళ్ ఉత్సవం

**కోదాడ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త**



తమ్మరబండపాలెం గ్రామంలో స్వయంవ్యక్తముగా వేంచేసియున్న శ్రీ దేవల్ బాలాజీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములు వారి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంల నిర్వహించబడుతున్న ధనుర్మాసం తిరుప్పావై ప్రవచనాలు దివ్యంగా సాగుతున్న నేపథ్యంలో శనివారం 9 గంటలకు 28వ పాశురమన కఊవైగళ్ పాశురార్ధ వివరణ, తాత్పర్యం, ప్రాశస్త్యం గురించి చాలా వైభవంగా ప్రవచనం నిర్వహించబడింది. ఆ తరువాత ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు శ్రీవారి శ్రవణ నక్షత్రయుక్త మాస కళ్యాణం అత్యంత రమణీయంగా జరిగింది. అనంతరం మహా నివేదన, మంగళాశాసనము, తీర్ధ ప్రసాద వినియోగం, పీటల మీద కూర్చున్న దంపతులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీమాన్ ముడుంబై వేణుగోపాలచార్యులు, నారాయణచార్యులు, ప్రవచనకర్తలు ముడుంబై లక్ష్మణాచార్యులు, శ్రీనివాసాచార్యులు, ఈవో టివి చలపతి, అశేష సంఖ్యలో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సన ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

**కోదాడ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త**




సన ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కోదాడ మున్సిపల కమీనర్ ఎన్. వెంకటేశ్వరనాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత గొప్పతనం, ఆయన ఆశయాలు, ఆయన మార్గాలను అనుసరించి యువత అందరూ ప్రశాంతమైన మనస్సుతో తమ ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆయన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండి నజీరుద్దీన్, ప్రిన్సిపాల్ బిఆర్‌సిహెచ్‌ఎస్ నాగప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ మేకల రామారావు, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి నుండే సంస్కృతి సాంద్రాయాలు, నైతిక విలువలు



**నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త:** విద్యార్థులకు పాఠశాల స్థాయినుండే మన సంస్కృతి సాంద్రాయాలు, నైతిక విలువలు నేర్పిస్తున్నామని, వారికి మన సాంప్రదాయాలు అర్థమయ్యేలా అన్ని పండుగలను, వాటి ఆచరణలో పాటించే సాంప్రదాయాలను నేర్పిస్తున్నామని మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ కృష్ణవేణి హైస్కూల్ కరెస్పాండెంట్ మట్ట చెన్నయ్య తెలిపారు. పాఠశాల ఆవరణలో అంబరాన్నంటే సంక్రాంతి సంబరాలను విద్యార్థులతో కలిసి నిర్వహించి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో రంగురంగుల రంగవల్లులు దిద్దడంతో పాటు గాలి పటాలు ఎగురవేయడం, బొమ్మల కొలువు, గంగిరెద్దులాట, ఎరకలి నాంచార్యుల నాంచారి పోటీలలో ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. వివిధ కళాప్రదర్శనలు కనులవిందుగా ప్రదర్శించి అందరి మన్ననలను పొందారు. కార్యక్రమంలో చైర్మన్ మట్ట సబిత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యువత అభ్యుదయం వైపు నడవాలి

మర్రిగూడ, జనవరి 13 ప్రభాతవార్త



యువత భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, చెగువేరాలను ఆదర్శంగా తీసుకుని అభ్యుదయం వైపు నడవాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఇందుర్తి గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐల ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడల సందర్భంగా జూనియర్ కబడ్డి పోటీలను ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల్లో ప్రాధాన్యత కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి మరింత శిక్షణ అవసరమని, అదే రకంగా ఫిట్‌నెస్, స్నేహభావాన్ని పెంపొందించడం కోసం కులాలు, మతాలకతీతంగా నడుచుకోవడం క్రీడాకారులకు అవసరమన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, గ్రామ సర్పంచ్ జంగిలి ప్రసన్న రవి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, గిరి విష్ణు, బద్రి, ఐతగోని నరసింహా, ఎండి హుస్సేన్, మహేశ్వరం గణేష్, ఏర్పుల శివనందిని, పగిళ్ల శ్రీను, గిరి, కరుణ్, పవన్‌చారి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక, శారీరక ధృడత్వానికి దోహదపడతాయి

-సర్పంచ్ ఆదిరాల నాగేష్

పెద్దఅడిశర్లపల్లి,జనవరి13,ప్రభాతవార్త:




క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి దోహదపడుతాయని,విద్యార్థి దశ నుండే పిల్లలు చదువుతో పాటు ఆటల పోటీలలో కుడా రాణించా లని సర్పంచ్ ఆదిరాల నాగేష్ అన్నారు, సంక్రాంతి పండుగ సందర్భంగా శనివారం నాడు మండలంలోని అజ్మాపురం గ్రామపంచాయతీలో కబడ్డీ, క్రికెట్, ముగ్గుల పోటీలను ఆయన ప్రారంభించారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు, అంతే కాకుండా క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించడంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందడంతో పాటు వ్యక్తుల మధ్య స్నేహపూర్వకమైన సంబంధాలు ఏర్పాడుతాయని అన్నారు,క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతోగానో దోహదపడుతాయని అన్నారు,ఈ కార్యక్రమంలో దాతలు విడియాల అనిల్ అపోలో టైర్స్ ,సన్నాయిల ఉమామహేశ్వర్,గ్రాయ పెద్దలు పెరికేటి రామకృష్ణచారి,వస్కుల కృష్ణయ్య,ఇరుగం దిండ్ల గోవర్ధన్ గ్రామప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి జన్మదిన వేడుకలు

చిట్యాల, జనవరి 13, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం స్వామికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, నాయకులు బోడ శ్రీనివాస్, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, కొసనం అశోక్, చింటూ దశరథ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## సమస్యల పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

మర్రిగూడ, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలో అభివృద్ధి పనులు చేపట్టి మండలాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ బిసి సెల్ నాయకులు శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజశ్రారు. మండల కేంద్రంలో 100 పడకల దవాఖానా ఏర్పాటు చేయాలని, టిఎస్ ఆర్‌టిసి డిపో ఏర్పాటు చేయాలని, ఒడల కేంద్రంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం చేపట్టాలని, రైతు బజారు, మర్రిగూడ చౌరస్తా నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు సెంట్రల్ లైటింగ్, సివిల్ కోర్టు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా చర్లగూడెం, కిష్టరాయినిపల్లి రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేసి భూనిర్వాసితులకు మల్లన్నసాగర్ తరహాలో ప్యాకేజి, ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇప్పించాలని కోరారు. ఈ ప్రాంతం గత పాలకుల నిర్లక్ష్యం వలన వెనుకబడినందున ఎమ్మెల్యే మోడల్ అభివృద్ధి నిధులు కేటాయించి పనులు త్వరగా జరిపించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో టిడిపి బిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, సీనియర్ నాయకులు మహ్మద్ షర్ఫుద్దీన్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మునగాల, జనవరి 13 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మాధ వరంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కొక్కిరేణికి చెందిన జాల నాగమణి(31) కూలీ పనుల కోసం మాధవరంలో ఉన్న తన తండ్రి వద్దకు వెల్లి వస్తున్న క్రమంలో రోడ్డు పక్కన నిలబడి ఉన్న నాగమణిని హైద్రాబాద్ నుండి విజయవాడ వైపుకు వెళ్తున్న కారు వేగంగా ఢీకొట్టడంతో నాగమణి తీవ్రంగా గాయపడింది. చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్‌యాదవ్ తెలిపారు.

## గ్రామీణ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

...బిఆర్ఎస్ నాయకులు గోవిందరావు

పెన్‌పహాడ్,13జనవరి,ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయి గ్రామీణ క్రీడలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొండమీద గోవిందరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని చెట్లము కుందాపురం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నేతాజి యువసేల యూత్ ఆధ్వర్యంలో నేటి నుండి 15 వరకు నిర్వహించే కబడ్డీ,డాన్స్ బేబి డాన్స్, ముగ్గులపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో దేహదారుఢ్యం, మానసిక ఉల్లాసం పెంపొందు తాయని అన్నారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 30016, ద్వితీయ 25016, తృతీయ 20016, నాలుగవ బహుమతి 15016, ఐదవ బహుమతి12016,ఆరవబహుమతి 10016,7వ బహు మతి8016, 8వ బహుమతి 6016లతో పాటు డాన్స్ బేబి డాన్స్, ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్యాల కృష్ణమూర్తి, జి.వీర స్వామి, నేతాజీ యువసేన యూత్ సభ్యులు అంజనపల్లి సుధాకర్ , అనంతుల గోపాలకృష్ణ,మోదాల గోపిచారి, వాసరాములు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన తునం రవి

మాడ్గులపల్లి, జనవరి 13 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిని శుక్రవారం మాడ్గులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తునం శోభ -రవి మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నల్లగొండ మూడు నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉన్న మాడ్గులపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నిధులు కెటాయించాలని కోరారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

నడిగూడెం, జనవరి 13 ప్రభాతవార్త



మండల ప్రజలకు ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపు కోవాలని, ప్రతి కుటుంబంలో శాంతి, వెలు గులు నిండాలని ఆమె ఆకాంక్షించారు. పాడి పంటలకు అవసరమైన పశు సంపదను పూజించాలని, అనాధిగా వస్తున్న సంప్ర ృదాయాలను పాటిస్తూ ముందుకు వెళ్ళాలన్నారు. ప్రజలంతా అష్టైశ్వర్యాలతో, సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

## మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్ ఆధ్వర్యంలో భారీ విజయం

కోదాడ రూరల్, జనవరి 13 ప్రభాతవార్త

పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామంలో మత్స ్య పారిశ్రామిక సొసైటీ ఎన్నికలో మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్ ఆధ్వర ్యంలో భారీ విజయం సాధించింది. శనివారం కోమరబండ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సొసైటీ చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. సొసైటీ చైర్మన్‌గా దేవపంగు వెంకటి, వైస్ చైర్మన్‌గా దేవపంగు ముత్తయ్య, కార్యదర్శి వేమూల వీరబాబగౌడ్‌లు విజయం సాధించారు. వారి వెంట మాజీ అధ్యక్షులు పసుపులేటి రామారావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సంపెట ఉపేందర్, డైరెక్టర్లు కామళ్ల వెంకమ్మ, సోందుభి తదితరులు పాల్గొన్నారు.

## పులిచర్లలో మండలస్థాయి కబడ్డీ పోటీలు

పెద్దవూర, జనవరి 13 ప్రభాతవార్త:

నేడు పులిచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకులు గడ్డంపల్లి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మండలస్థాయి పోటీలు నిర్వహించబడునని ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ పోటీలు జడ్పీ హెచ్ఎస్ పులిచర్ల పాఠశాలలో 2గంటలకి ఆదివారం పులిచర్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మన సంస ్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కబడ్డీ పోటీలు నిర్వహించుచున్నాము. పోటీలో గెలిచిన వారికి ప్రథమ బహుమతి రూ.10,000, ద్వితీయ బహుమతి 5,000 ఇవ్వబడును. కావున ఇట్టి పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎంట్రీ ఫీజు రూ.500గా నిర్ణయించడం జరిగింది. ఫోన్‌నెంబర్లు 8096421130, 8688336533 సంప్రదించాలని కోరారు.

## నేతన్నలకు స్టాండ్ మగ్గాల పంపిణి

....ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చండూరు/గట్టుప్పల,13జనవరి,ప్రభాతవార్త:

గట్టుప్పల మండల కేంద్రంలో చేనేత కార్మికులకు స్టాండ్ మగ్గాలను శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో గుంట మగ్గాల స్థానంలో స్టాండ్ మగ్గాల కల్పనలో భాగంగా పంపిణి చేయ డం జరిగిందని అన్నారు. గట్టుప్పల్ క్లస్టర్ పరిధిలోని గట్టుప్పల్,తేరేటిపల్లి, కమ్మగూడెం గ్రామ చేనేతలకు 493 స్టాండ్ మగ్గాలను ఎమ్మెల్యే చేతులమీదగా పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కర్నాటి వెంకటేశం, సర్పంచ్ ఇడెం రోజా, ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్, ఎంపిటిసి గొరిగ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇంటంటికీ అయోధ్య రాముని అక్షింతల పంపిణి

*పెన్‌పహాడ్,13జనవరి,ప్రభాతవార్త:*



అయోధ్యలో జనవరి 22న జరిగే రామమందిర ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పంపిణి చేస్తున్న అయోధ్య రాముడి అక్షింతలను ఇటీవల మండలంలోని ధూపహడ్ రామాలయానికి చేరగా, రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ధర్మజాగరణ కమిటి ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ఇంటింటికీ అక్షింతలతో పాటు రాముడి చిత్రపటం, కరపత్రలను అందజేశారు. అయోధ్యలో సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మండల, గ్రామాల వ్యాప్తంగా పండుగ వాతావరణంలో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించాలని గ్రామ భక్తమండలి అధ్యక్షురాలు కిత సరోజనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి ధనలక్ష్మి, మల్లెపల్లి పున్నమ్మ, శైలజ, లింగమ్మ, కాంతమ్మ, ధనమ్మ, జయమ్మ, నాగమణి, పుష్పమ్మ,సామ్రాజ్యం ,విజయ,పూర్ణ, రాంబాయమ్మ, మంగమ్మ, భవాని, పద్మ,రేణమ్మ, శంకరమ్మ, వెంకన్న, సత్యమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

*గుర్రంపోడ్, జనవరి 13, ప్రభాతవార్త:*



గుర్రంపోడు మండలం నడికూడ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జరుగుతున్న కబడ్డీ పోటీలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెలగపూరి కరుణాకర్‌రావు, నడికుడ ఎంపిటిసి కళ్యాణ్ ప్రారంభించారు. కలకొండ పద్దె లక్ష్మయ్య, కలకొండ గోపయా, టంగుటూరి సాగర్, పాలడుగు శంకర్, మదనాబాయిన నర్సింహ, మారపల్లి శంకర్, దాసరి మల్లయ్య, ఎండి చంద్‌పాష, బైరెడ్డి సైదిరెడ్డి,కలకొండ సైదయ్య, దాసరి లక్ష్మయ్య, దాసరి వెంకటయ్య, వార్డు మెంబర్ కొమ్ము శంకర్, కలకొండ యాదయ్య, యూత్ నాయకులు, భరత్‌కుమార్, శ్రీకాంత్, దాసరి సైదులు, కొమ్ము అంజి, దాసరి సైదులు, పలగుడు సైదులు, కలకొండ కార్తీక్, బొల్లారం మాజీ సర్పంచ్ వెంకటయ్య, వెలగపూరి రాంబాబు, ఎండి సర్వర్, ఆర్.శంకర్, వెలగపూరి శేకర్‌రావు, కొమ్ము లింగయ్య, బైరు శంకర్, మల్లయ్య, తరి, శివ, ఎస్‌కె ఫయాజ్, ఎస్‌కె. బాబుజానీ, పి.నగేష్, వెలగపూరి శంకర్‌రావు, ఎస్‌కె ఉస్మాన్ పాల్గొనటం జరిగింది

## శ్రీశైల మల్లన్న మొక్కుతీర్చుకున్న అభిమానులు

*నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త*

నకిరేకల్ శాసన సభ్యులుగా వేముల వీరేశం గెలవాలని మొక్కుకుని ఆయన గెలుపుకు కృషి చేసిన అభిమానులు తమ అభిమాన నేత గెలుపుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ శ్రీశైల మల్లికార్జునుని దర్శించుకుని తమ మొక్కును తీర్చుకున్నారు.స్వామిని దర్శించుకుని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడే శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థించినట్లు వారు తెలిపారు.స్వామిని దర్శించుకున్న వారిలో మండల నాయకులు ఇడకుళ్ళ భిక్షమయ్య, దోసపాటి ప్రసాద్, మట్టిపల్లి శ్రీనివాస్, చల్లా వాసుదేవ్, వెంపటి శ్రీను, పుల్లెంల అచ్చాలు, బూర్గు జనార్ధన్, వెంకన్న, పుల్లెంల అచ్చాలు, రామలింగం, ఏళ్ళ వెంకన్న తదితరులు ఉన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పిఆర్‌టియు తెలంగాణ సంఘం పనిచేస్తుంది

**పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి**

*నల్లగొండ అర్బన్, జనవరి 13, ప్రభాతవార్త:*

సమస్త ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం పనిచేస్తుందని పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ లెక్చరర్స్ భవనంలో పిఆర్‌టియు తెలంగాణ జిల్లా కార్యవర్గ సమావేశం లో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 9వతేది 2011 సంవత్సరంలో స్థాపించిన పిఆర్‌టియు తెలంగాణ సంఘం అను నిత్యం ఉపాధ్యాయ సమస్యల సాధన పరిష్కార మార్గాలను చూపుతూ వాటి అమలు దిశగా పోరాటాల నిర్వహించామని తెలిపారు. టిఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో బదిలీలు ప్రమోషన్ లేక ఉపాధ్యాయులు చాలా అవస్థలు పడ్డారని వాటి పరిష్కారం దిశగా తమ సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 317 జీవో వల్ల నష్టపోయిన భార్యభర్తల బదిలీలు, సిపిఎస్ విధానం పిఈటి భాషా పండింతుల అప్టేడేషన్ సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. పిఆర్‌టియు బి అధ్యక్షత, ప్రధాన కార్యదర్శులు గారపాటి ఉమాకర్‌రెడ్డి, డా.పర్వతి సత్యనారాయణ, సంయుక్తంగా పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులు



బలపడినప్పుడే సంఘం బలపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ సంఘం నిర్మాణానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు చిలుముల బాల్‌రెడ్డి, శంకర్, రాష్ట్ర కార్యనిర్వహాక అధ్యక్షులు మంచిరెడ్డి అనంతరెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, జిల్లా గౌరవాధ్యక్షులు కందిమళ్ళ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వివిధ సంఘాల నుంచి పిఆర్‌టియు తెలంగాణ సంఘంలోకి చేరికలు జరిగాయి.

# వెలిమినేడులో సంక్రాంతి ముగ్గుల పోటీలు ప్రారంభం

*చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:*



సంక్రాంతి అంటేనే మహిళలకు ముగ్గుల పండుగని, క్రీడలు, ముగ్గుల పోటీలు యువతీ, యువకుల్లో స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీలను సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహలతో కలిసి ఆమె శనివారం ప్రారంబించారు. గ్రామానికి చెందిన మహిళలు, యువతులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కూడా ముగ్గులు వేసి అలరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీలు విద్యార్థులు, మహిళలల్లోని సృజనాత్మకతను వెలికితీస్తాయన్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా పోటీలు నిర్వహిస్తున్న యువ జన, విద్యార్థి సంఘాల నాయకు లను ఆమె అభినందించారు. అంతకుముందు క్రీడల జెండాను ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ, డివైఎఫ్ఐ జెండాను ఆ సంఘం ఎంపిటిసి సభ్యురాలు దేశబోయిన స్వరూప నర్సింహ్మా, డివైఎఫ్ఐ జెండాను ఆ సంఘం నాయకుడు కూరాకుల బాలరాజు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి, వివిధ ప్రజాసంఘాల నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, నెల్లికంటి నర్సింహ, నాతి వెంకటరామయ్య, పంది నరేష్, దేశబోయిన నర్సింహ,గోలి సాయికిరణ్, మామిడి రాములు, రాంరెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త: చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అరూరి నర్సింహ్మా, అంశల లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం ఆ గ్రామంలోని మృతుల కుటుంబ సభ్యులు వేర్వేరుగా నిర్వహించిన దశదిన కర్మకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ హాజరై మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల ఒక్కో కుటుంబానికి రూ. 5వేల చొప్పున మొత్తం రూ.10వేల నగదును ఆర్థికంగా నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట గ్రామ సర్పంచి దేశబోయిన మల్లమ్మ పాపయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, అంశల సత్యనారాయణ, మేడబోయిన సత్తయ్య, దేశబోయిన మల్లేష్, బొంతల సురేందర్‌రెడ్డి, చిర్రగోని శ్రీశైలం, దేవిరెడ్డి లింగారెడ్డి, కాటం సత్తయ్య, గోలి మహేష్, చెరుకు నాగరాజు, అరూరి పాండు, అంశల శ్రవణ్, మేడి రాజు, గోలి నరేష్, అమీర్, చిన్నం అశోక్, దయాకర్ ప్రదీప్, బైకాని స్వామి తదితరులు ఉన్నారు.

## క్రీడలు యువతలో ఐక్యతను పెంపొందిస్తాయి

చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త: క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయని సర్పంచి దేశబోయిన మల్లమ్మ పాపయ్య అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ క్రీడాపోటీలను ఆమె స్థానిక నాయకులు, పార్టీశ్రేణులతో కలిసి శనివారం ప్రారంభించి మాటాడారు. గ్రామీణ ప్రాంతాల్లోనిక్రీడాకారులలో దాగి వున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్‌లు ఎంతగానో దోహద పడుతాయన్నారు. అనంతరం క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు వాలీబాల్ ఆడి ఉత్సహపరిచారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, కార్యదర్శి చిరగోని శ్రీశైలం, మాజీ అధ్యక్షులు చీమల వీరేశం, ఎన్ఎస్‌యుఐ గ్రామశాఖ అధ్యక్షులు ఏర్పుల సత్యనారాయణ నాయకులు అంతటి సాయినాథ్, కంచుకొమ్ముల శ్రీనివాస్, దేశబోయిన మల్లేష్, ఉంగరాల పటేల్, చిరగోని శ్రీశైలం,చీమల రాజేష్, వీరమల్ల మల్లేష్, గోలి మహేష్, చిరగోని గణేష్, అరూరి జయ కృష్ణ, గోలి నరేష్, ఎండిసోయల్, దేశబోయిన నరేష్, వడ్డెపల్లి శివప్రసాద్, గోలి సురేష్, అరూరి శివకుమార్, ఎండి అమీర్, బైకానిస్వామి,పాల్గొన్నారు.



# ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మర్రిగూడలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

## విజేతలకు బహుమతులను అందజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి





**నల్లగొండ అర్బన్, జనవరి 13, (ప్రభాతవార్త):** మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మర్రిగూడలో పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేస్తానని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 13,14 వార్డులలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రధాన కార్యక్రమంలో గుమ్ముల మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేయడం అభినందనీయమన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొని గెలుపొందిన మహిళలకు మున్సిపల్ సిఈఓ. జ్యోతి, స్థానిక కౌన్సిలర్ బొజ్జ శంకర్‌తో కలిసి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బొజ్జ నిఖితకు రూ. 10వేలు, ద్వితీయ బహుమతి బొజ్జకావేరికి రూ. 7,500, తృతీయ బహుమతి పొందిన బొజ్జ రక్షిత రూ.5వేలతో పాటు పోటీల్లో పాల్గొన్న మహిళలందరికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గురిజవెంకన్న, గుమ్ముల నాగిరెడ్డి, సుంకరబోయిన మధు, బొజ్జ చిరంజీవి, కొప్పోలు సైదులు, కొప్పోలు వెంకన్న, బుర్రి యాదయ్య, బొజ్జ నరేందర్, బీపంగి సైదులు, బొజ్జరాము, బీపంగి అర్జున్, బొజ్జరాజు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సూక్ష్మజీవుల జీవ వైవిధ్యం కొరకు బయో-చారు

**నార్కట్‌పల్లి, జనవరి 13 (ప్రభాతవార్త)**



పంటలకు అధిక దిగుబడి రావడానికి, భూమిసారం పెరగడానికి బయో–చారు ఎంతగానో ఉపయోగపడుతుందని దేశ్ పాండే ఫౌండేషన్ పి.యూ మేనేజర్ హరీష్ రైతులకు అవగాహన కల్పించారు.శనివారం ఫౌండేషన్ నిర్వహించే బిసిఐ ప్రాజెక్టులో భాగంగా మండలంలోని చౌటబావి గ్రామంలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని భూమి సారాన్ని పెంచడానికి సూచనలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంట తొలగించుకొని పూర్తిగా తగలబెట్టకుండా బూడిది కాకుండా బొగ్గుగా కాల్చుకుని దానితోపాటు సహజ ఎరువులు కలిసి భూమిలో వేసి కలియ దున్నినట్లయితే భూమిలో ఆర్గానిక్ కార్బన్ పెరగడం మరియు భూమిలో సూక్ష్మజీవుల జీవ వైవిధ్యం మెరుగుపడుతుందని, పంటలో అధిక దిగుబడి రావడం జరుగుతుందని ఆయన చెప్పారు.కార్యక్రమంలో ఎం.లింగయ్య, శ్రీధర్, సుధాకర్, అంజి,రైతులు, కో ఫార్మర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

**నార్కట్‌పల్లి, జనవరి 13 (ప్రభాతవార్త)**



సంక్రాంతి పండుగ అంటేనే పల్లె పండుగ అని, తెలుగువారి సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప అన్నారు. శనివారం సంక్రాంతి సంబరాలలో భాగంగా మండల కేంద్రంలోని హైస్కూల్ రోడ్డు, ప్రైమరీ స్కూల్‌నందు నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలోని సృజనాత్మకతను బయటకు తీయడానికి సంక్రాంతి సంబారలలో భాగంగా నిర్వహించే ముగ్గుల పోటీలు ఒక వేదికగా ఉంటాయని ఆమె అన్నారు.మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ముగ్గుల పోటీలతో పాటు వివిధ సాంప్రదాయిక పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా పక్షపాతి అని వారి అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని, వారికి ఆర్థిక స్వాలంబన కలిగిస్తే కుటుంబాలు కూడా బాగుంటాయన్న దూర దృష్టితో ఆలోచించి వారికి అండగా నిలుస్తు న్నారని అన్నారు .అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ అంఢాలు, స్థానిక నాయకులు పుల్లెంల అచ్చాలు గౌడ్, సిలివేరు గిరి హేమలత, జెరిపోతుల భరత్, నట్టు సత్తయ్య, రాధారపు విజయలక్ష్మి, ఇడుకుళ్ళ భిక్షమయ్య , ప్రజ్ఞాపురం సత్యనారాయణ, బోడ శంకర్, గడ్డం వెంకటేశ్వర్లు, ఇడుకుళ్ళ సంపత్,జిల్లా చిన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ జూబ్లీ వేడుకలకు సిద్ధమైన కమ్మగూడెం చర్చి

## మూడు రోజులపాటు ఉత్సవాలు

**కట్టంగూర్, జనవరి 13,(ప్రభాతవార్త)**




మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నపురి(కమ్మగూడెం)లోని నిష్కళంకమాత దేవాలయం యాభై సంవత్సరాల స్వర్ణోత్సవాలకు ముస్తాబైంది. ఈసందర్భంగా చర్చిని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు జరుగనుండగా శనివారం జెండా ప్రదక్షిణ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఈనెల 14,15వ తేదీలలో మిగిలిన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈనెల 14న ఉదయం ద్విబలిపూజ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం సాయంత్రం ఒత్తులు,బత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని, ఈనెల 15న ఉదయం కార్డినల్ పూల ఆంథోని, ఇతర గురువులు, మతకన్యలు,విశ్వాసులతో కలిసి దివ్యబలిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చర్చి ఫాథర్ గ్రాగోరి వెల్లడించారు. కావున ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున భక్తులు హాజరై నిష్కలంకమాత దేవాలయ ఉత్సవాలను దిగ్విజయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# రంగవల్లులు సాంప్రదాయాలకు ప్రతీక

**నార్కట్‌పల్లి, జనవరి 13 (ప్రభాతవార్త)**

సంక్రాంతి పండుగ సందర్భంగా జరుపుకునే అనేక సాంప్రదాయాలలో రంగవల్లులు ముఖ్యమైన పాత్రను పోషిస్తాయని, వాటి ద్వారా స్త్రీల సృజనాత్మకత ను ప్రదర్శించడానికి వేదికలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప అన్నారు.శనివారం మాజీ ఎంపిటిసి రాధారపు విజయలక్ష్మి భిక్షపతిల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .అందరూ సాంప్రదాయ బద్ధంగా సంక్రాంతి పండుగను సంతోషాలతో జరుపు కోవాలని, ఇటువంటి పోటీలు సాంప్రదాయాలను ముందు తరాలకు అందిస్తాయని అన్నారు.అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను, పాల్గొన్న వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య అంఢాలు, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న యాదవ్, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, నాయకులు ఇడుకుళ్ళ భిక్షమయ్య, ప్రజ్ఞాపురం రాములు, మదన్ గోపాల్, కర్నాటి రమాదేవి, బొల్లా ధనలక్ష్మి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఏళ్ళ వెంకన్న, ఇడుకుళ్ళ సంపత్, దూదిమెట్ల మంజుల, పావని, కల్లూరి నాగరాజు, నిమ్మనగోటి శివశంకర్, మునుకుంట్ల శ్రీను, గెల్లి మల్లేశ్, బోడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

## ఎమ్మెల్యే ఆహ్వాన పత్రిక అందించిన అర్చకులు, గ్రామస్తులు

**నార్కట్‌పల్లి, జనవరి 13 (ప్రభాతవార్త)**



ఈ నెల 20 నుండి 30 వరకు జరుగనున్న మండలంలోని శాపల్లి శ్రీ కమలాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని నకిరేకల్ శాసన సభ్యులు అన్నారు.శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఆలయ అర్చకులు కారంపూడి నరసింహాచార్యులతో కలిసి బ్రహ్మోత్స వాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు వేదాశ్వీచనాలు, ఆహ్వాన పత్రిక అందజేశారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అర్చకులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తామని, కావలసిన ఏర్పాట్లను పర్య వేక్షించాలని మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్ మరియు గ్రామస్తులకు సూచించారు. ఉత్సవాలలో భాగంగా ఈ నెల 24న గరుడ ముద్ద, 25న కళ్యాణోత్సవం, 28న రథోత్సవం, దోపోత్సవం, 29న పుష్పయాగం, 30న డోలోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. కార్యక్రమంలో గోలి సాగర్ రెడ్డి,బింగి మహేశ్, మాదాసు నర్సింహ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హోల్‌సేల్ మొబైల్ దుకాణంతో నిరుపేదల పొట్టలు కొట్టొద్దు

## ప్రజాపోరాట సమితి అధ్యక్షులు నూనె వెంకటస్వామి

**కట్టంగూర్, జనవరి 13,ప్రభాతవార్త;** కట్టంగూరు మండల కేంద్రంలో ఇటీవల ప్రారంభం కానున్న గుజరాత్‌కు చెందిన హోల్సేల్ మొబైల్ భారీ షాపింగ్ మాల్‌ను స్థానిక రెవెన్యూ,పోలీస్ అధికారులు, గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు చొరవతో ప్రారంభించనీయవద్దని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఈమేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకి అందజేశారు. ఈసందర్భంగా నూనె వెంకటస్వామి మాట్లాడుతూ పెద్ద మొబైల్ హోల్‌సేల్ దుకాణం ప్రారంభం అయితే ఇప్పటికే పదిమంది చిన్న దుకాణదారులు,మరియు వారిపై ఆధారపడిన వందమంది కుటుంబ సభ్యులు జీవనం కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.కట్టంగూరు లాంటి చిన్న పట్టణంలోని పదిమంది దుకాణదారులను కాపాడాలన్నారు. కార్యక్రమంలో కట్టంగూరు పట్టణ మొబైల్ యజమానుల అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జునచారి, సుంకరబోయిన గంగాధర్, జెల్లా అశోక్,పసుల సైదులు, పెద్ది శైలేందర్,గణేష్, భాస్కర్, బొడ్డుపల్లి మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి జనవరి 13 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమఅర్చకులు శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ హరిచందనను కలిసిన ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ నాయకులు



**నల్లగొండ అర్బన్, జనవరి 13, ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దాసరి హరిచందనను శనివారం ఐఎంఏ నీలగిరి బ్రాంచి అధ్యక్షులు డాక్టర్ అనితరాణి, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సి.హెచ్ పుల్లారావు ఆధ్వర్యంలోని డాక్టర్లు సీనియర్ డాక్టర్లతో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేతో స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఐఎంఏ నీలగిరి బ్రాంచి స్థితిగతులు అలాగే ఎప్పుడు స్థాపించారు అనే విషయాలు కూలంకషంగా అడిగి తెలుసుకున్నారని తెలిపారు. ఐఎంఏ నాయకులు డాక్టర్లపై హాస్పిటల్‌పై హాస్పిటల్ సిబ్బందిపై జరుగుతున్నటువంటి అమానుషమైన చర్యలు దాడులు గురించి కలెక్టర్‌కు వివరించారు. డాక్టర్లు ప్రభుత్వ సామాజిక కార్యక్రమంలో ముందంజలో ఉండాలని కలెక్టర్ తెలిపారని ఐఎంఏ డాక్టర్లు వివరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఐఎంఏ, జనరల్ సెక్రటరీ డాక్టర్ రమేష్, ట్రెజర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వైస్ ప్రసిడెంట్ డా.రాజేశ్వరి, సీనియర్ వైద్యుడు ఐఎంఏ సలహాదారుడు డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.

## గాలిపటం జాగ్రత్తలు పాటిస్తేనే ఆనందమయం



**చిట్యాల రూరల్, జనవరి 13, ప్రభాతవార్త:**

సంక్రాంతి పండుగంటే ఇళ్ల ముందు వేసే రంగువల్లులు, పిండివంటలు ఘుమఘుమలే కాదు ఆకాశాన్నంటే పతంగుల వేడుక కూడా ఈ పండుగ అంటే చిన్నా పెద్దా అందరికి ఇష్టమే పతంగులతో చిన్నారులు చేసే సందడి అంతాఇంతా కాదు. పతంగి ఆకాశంలో ఎగురుతుంటే కేరింతలు కొడుతుంటారు. పక్కవారి పతంగులు వెంటాడి తెచ్చేందుకు పోటీపడుతుంటారు. ఇక తెగిన పతంగిని చేజిక్కించుకునేందుకు పరుగులు తీసేవారు సైతం ఉంటారు. ఒకప్పుడు చిన్న పెద్దా తేడా లేకుండా ఎగురవేసే వివిధ రంగుల పతంగులు ఆకాశంలో హరివిల్లులలా కనిపిస్తుంది. ఈ వేడుక మారుతున్న కాలానికి అనుగుణంగా వన్నె తగ్గింది. గతంలో వీధి వీధిలో గాలిపటాలను విక్రయించే దుకాణాలు కనిపించేవి. ప్రస్తుతం డిమాండ్ దృష్ట్యా కొన్ని ప్రాంతాలకే పరిమితమవడంతో ఎక్కడో ఒకటి, రెండు మాత్రమే ఎగురుతూ కనిపిస్తున్నాయి. ఈ సమయంలో పిల్లలు పలు జాగ్రత్తలు పాటిస్తే పండుగ ఆనందమయం అవుతుంది.

**మార్కెట్‌లో రకరకాల రూపాల్లో పతంగులు:**

కాగితం, ప్లాస్టిక్ పేపర్లతో చతురస్రాకారంగా చేసే గాలిపటాలతో పక్షులు, తుమ్మెద స్పైడర్మెన్ వంటి వివిధ ఆకారాల్లో ఉన్న పతంగులు దుకాణాల్లో దర్శనమిస్తున్నాయి. ఇవి పిల్లల్లో ఆసక్తిని రేపుతున్నాయి. ఆకారం, పరిమాణాన్ని బట్టి ఒక్కొక్కటి రూ. 5 నుంచి 100 వరకు అందుబాటులో ఉన్నాయి.

**పతంగులు ఎగురవేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

1.రోడ్లపై ట్రాఫిక్ ప్రాంతాల్లో పతంగులు ఎగురవేయకపోవడమే మంచిది. ఆటల ప్రాంగణం ఎంచుకుంటే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చు.

2. ఇంటి స్లాబులపై చిన్నారులు ఎగురవేస్తున్న సమయంలో పెద్దలు ఓ కంట కనిపెట్టాలి.

3. విద్యుత్ తీగలకు పతంగులు తగలకుండా చూసుకోవాలి. ఒకవేళ తగిలినా తీసేందుకు ప్రయత్నించకూడదు. చెట్ల కొమ్మలకు తగిలి ఉంటే తీసేందుకు సాహసం ఎట్టిపరిస్థితుల్లో చెయొద్దు.

4. గాలిపటాలు ఎగురవేసేందుకు సాంప్రదాయ దారాన్ని వినియోగించడం ఉత్తమం.

**పక్షులకు హాని...**

పండుగ సందర్భంగా పతంగులతో పాటు పక్షులను స్వేచ్ఛగా ఎగరనివ్వాల్సిన అవసరముంది. కేంద్ర చట్టం ప్రకారం ప్రమాదకరమైన చైనా మాంజ వాడకాన్ని ప్రభుత్వం నిషేదించింది. గ్లాస్ కోటింగ్‌తో కూడిన నైలాన్ సింథటిక్ ధారాన్ని గాలిపటాన్ని ఎగురవేసేందుకు వాడడంతో వాటిలో చిక్కుకొని పక్షులతో పాటు మనుషులకు గాయాలవుతున్నాయి. అటవీశాఖ అధికారులు దుకాణాలను తనిఖీలు చేసి దీన్ని ఎవరైనా విక్రయిస్తే కేసులు నమోదు చేస్తారు. ఈ మాంజాను వాడితే పక్షుల ప్రాణాలకు ముప్పు తప్పదు. ఒకవేళ వాడితే శిక్షకు అర్హులవుతారని గుర్తుంచుకోవాలి.

**పతంగులు ఎగురవేసేటప్పుడు నిర్లక్ష్యం వద్దు: ఇరుగు రవి, ఎస్ఐ చిట్యాల**

సంక్రాంతి పండుగవేళ గాలిపటాలు ఎగురవేసే ఉత్సాహంలో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని లేనిపోని ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దు. ముఖ్యంగా విద్యుత్‌తీగలు, నియంత్రికలు లేని ఖాళీ ప్రదేశాలను ఎంచుకొని పతంగులు ఎగురవేయాలి. ఇళ్ళు, దాబాలపై పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు పక్కన పెద్దలు ఉంటూ, వారినిజాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండాలి. పతంగులు విద్యుత్ తీగలకు చుట్టుకోవడం వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారముందన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉంటూ పండుగను ఆనందంగా జరుపుకోవాలి.



## ఉత్సాహభరితంగా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు



**మేళ్లచెరువు జనవరి 13 ప్రభాతవార్త**

మండలంలోని రేవూరు గ్రామంలో శనివారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు ప్రారంభించారు. భారీ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనడంతో ఉత్సాహభరితంగా కబడ్డీ పోటీలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి శాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, కాం గ్రెస్ జిల్లా ఓబిసి చైర్మన్ శెట్టి రామచం ద్రరావు, సాదం గంగయ్య, గురవయ్య, దస్తగిరి, హనుమంతరావు, పుల్లయ్య, కృష్ణారెడ్డి, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ది ప్రజా ప్రభుత్వం

### ఆరు గ్యారంటీలు అమలుచేస్తాం ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి

**మఠంపల్లి జనవరి 13 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ప్రజలపార్టీ అని ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతానని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి అన్నారు. శని వారం మండలంలోని రఘునాథపాలెంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలను ఆమె ప్రారంభించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కా ంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమపథకాలను అందజేస్తుందని గత ప్రభుత్వంలో అన్ని వర్గాలప్రజలకు అన్యాయం జరిగిందని, భూదందాలు, అ క్రమ వ్యాపారాలు, అమాయకులపై కేసులుపెట్టి ఇబ్బందులకు గురిచేశారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని, ప్రజలందరు పార్టీకి అండగా ఉన్నారని ఆమె అన్నారు. అనంతరం రాజీవ్‌గాంధీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించి క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, యువత క్రీడలలో రాణించాలని ఆమె కోరారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు భూక్యా మంజునాయక్, పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రయ్య, మాజీ ఎంపిపి రామిశెట్టి అప్పయ్య, నాగుల్‌మీరా, నిజాం, అచ్చయ్య, మాగం నరసింమారావు, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ క్రీడలు నిర్వహించడం అభినందనీయం

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 13 ప్రభాతవార్త**


సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లింగగిరిలో సంక్రాంతి సంబరాలలో గ్రామీణ క్రీడాపోటీలను, రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ధృడత్వానికి ఉపయోగపడతాయన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన యువతను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, మాజీ జడ్‌పిటిసి హఫీజా నిజాముద్దీన్, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, చక్కెర వీరారెడ్డి, ఆదెర్ల శ్రీని వాసరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## యాదగిరీశుడి సేవలో పలువురు ప్రముఖులు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఆలేరు శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత శాసనసభ్యుడు హెచ్.ఎం.రేవన్నలు, తెలంగాణ రాష్ట్ర డీసీపీ సెంట్రల్ జోన్ శరత్‌చంద్ర పవర్ ఐపీఎస్, ఖమ్మం జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్‌లు దర్శించుకున్నారు. ముందుగా వీరంతా దేవస్థాన అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.



# గోదాదేవి కళ్యాణానికి ఏర్పాట్లు

## నెల రోజులుగా నిర్వహిస్తున్న ధనుర్మాస వేడుకలు

## నేడు భోగి పండుగ.. భోగి మంటలకు ప్రాధాన్యత

## గాలిపటాలను ఎగురవేయడంలో పోటీపడుతున్న పిల్లలు

ప్రభాతవార్త, సూర్యాపేట

ధనుర్మాసంలో భాగంగా నేడు గోదాదేవి కళ్యాణాన్ని అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు వైష్ణవ ఆలయాలు ముస్తాబయ్యాయి. నెల రోజులుగా ఆలయాల్లో ధనుర్మాస వేడుకలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రోజుకొక పాశురాన్ని చదువుతూ గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వేకువజామున మహిళలు తలంటుస్నానాలను ఆచరించి వైష్ణవ ఆలయాలను సందర్శించి ధనుర్మాస వేడుకల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. కటిక చలిని సైతం పక్కకు పెట్టి తమ భక్తిపారవశ్యాన్ని చాటుకున్నారు. నేడు గోదాదేవి కళ్యాణంతో ధనుర్మాస వేడుకలు ముగియనున్నాయి. నెల రోజులుగా మంగళహారతులు, గాజులు, పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నేడు గోదాదేవి కళ్యాణ నిర్వహణకు వైష్ణవ ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయాల కమిటీ సభ్యులు విద్యుత్ దీపాల కాంతులతో ఆలయాలను అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కళ్యాణాన్ని తిలకించేందుకు హాజరు కానున్న నేపథ్యంలో ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. నెల రోజుల పాటు ధనుర్మాస వేడుకల్లో పాల్గొన్న భక్తులు కళ్యాణాన్ని తిలకించి భక్తిభావాన్ని చాటుకోవడంతో పాటు అమ్మవారి కృపకు పాత్రులు కానున్నారు. గోదాదేవి శ్రీ విష్ణుచిత్తులకు పూల తోటలో లభించిన కుమార్తె. గోదాదేవిని వారు ఎంతో అల్లారుముద్దుగా పెంచారు. యుక్త వయస్సు వచ్చిన తరువాత గోదాదేవి రంగనాథుడిని తన పతిగా పొందాలని తలంచింది. విష్ణు చిత్తుల వారు నిత్యం స్వామి వారికి పూలమాలలు అలంకరణ నిమిత్తం తీసుకెళ్లేది. అయితే వాటిని గోదాదేవి ముందుగానే ధరించి తరువాత స్వామి వారికి పంపించేది. ఓ రోజు ఈ విషయాన్ని గుర్తించిన విష్ణుచిత్తుల వారు ఎంతగానో దు:ఖించి స్వామి వారికి మాలాధారణ గావించరు. దాంతో స్వామి ముఖం చిన్నబోతుంది. దీనంతటికి తన కుమార్తె తప్పిదమే కారణమని భాదపడుతున్న నేపథ్యంలో స్వామి వారు విష్ణుచిత్తులతో అదేమి లేదని, ప్రతి రోజు తనకు గోదాదేవి ధరించిన మాలాధారణే కావాలని ఆదేశిస్తారు. దీంతో విష్ణుచిత్తుల వారు అలాగే చేశారు. అనంతరం గోదాదేవి తోటి బాలికలతో కలిసి తిరుప్పావు వ్రతార్చన చేశారు. అనంతరం స్వామి వారి ఆదేశానుసారం గోదాదేవి రంగనాథస్వామికి వివాహం జరిగింది. వివాహానంతరం గోదాదేవి ఆ చిద్విలాసునిలో లీనమవుతుంది. ఈ క్రమంలో విష్ణుచిత్తులవారు దు:ఖితులు కాగా రంగనాథస్వామి విష్ణుచిత్తులకు జ్ఞానోపదేశం చేసి మాయ నుండి వెలుపలకు వచ్చేందుకు సహకరించారు. గోదాదేవి వ్రతార్చన సమయంలో రచించిన తిరుప్పావై ఎంతో ప్రసిద్ది చెందినది. ధనుర్మాసంలో నిత్యం వైష్ణవ ఆలయాల్లో రోజుకో పాశురాన్ని పఠిస్తూ ధనుర్మాస వేడుకలను నిర్వహించి గోదాదేవి కళ్యాణాన్ని భోగి పండుగ రోజు నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా నేడు భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. మూడు రోజులు జరుపుకునే సంక్రాంతి పండుగలలో మొదటి రోజును భోగి అంటారు. దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకు భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతుంటాడు. దక్షిణార్ధ గోళంలో భూమికి దూరం కావడంతో చలి తీవ్రంగా పెరుగుతుంది. చలిని తట్టుకునేందుకు ప్రజలు చలి మంటలు వేసుకుంటారు. ఉత్తరాయనం ముందు రోజుకు చలి తీవ్రంగా పెరగడం కారణంగా తట్టుకునేందుకు భగభగమండే మంటలు అందరూ వేసుకోవడంతో ఈ రోజుకు భోగి అని పేరు వచ్చింది. భోగము అనే మాటకు అనుభవం అనే అర్థం. ఆనందంగా దేనిని అనుభవిస్తామో అనుభవించడం వల్ల పొందే ఆనందాన్ని భోగము అంటారు. ఆ విధమైన భోగములను అనుభవించే రోజును భోగి అని పేర్కొంటారు. గోదాదేవి రంగనాథస్వామి అనుగ్రహాన్ని పొందడం భోగి రోజే జరిగింది. దీంతో భోగి అనే పేరు భక్తి సంప్రదాయపరంగా నిర్వహించే వారని చెబుతుంటారు. సరిగ్గా అదే రోజు ధనుర్మాసం పూర్తి అవుతుంది. భోగి పండుగ రోజు భోగి మంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. ఈ మంటలకు ఎక్కువగా తాటాకులను ఉపయోగిస్తారు. కొత్త బట్టలు ధరిస్తారు. ఇళ్ల ముందు రంగు రంగులతో పెద్ద పెద్ద ముగ్గులను వేస్తారు. పిల్లలకు భోగి పళ్ల ఆశీర్వదిస్తారు. భోగి పళ్ల ఆశీర్వాదాన్ని శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. రైతులు భోగి పులక వేస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోడి పందేలు నిర్వహిస్తారు. చిన్న పిల్లలు ఆనందంగా గాలిపటాలు ఎగురవేస్తారు. సంక్రాంతికి ప్రభుత్వం సెలవులు ఇవ్వడంతో పిల్లలు గాలిపటాలు ఎగురవేసి ఆనందోత్సాహాలతో సంక్రాంతి పండుగను జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్రాంతి పండుగ అత్యంత ఘనంగా జరుపుకుంటారు. ఏది ఏమైనప్పటికీ మూడు రోజుల పాటు ప్రజలు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు.



# అంకితభావంతో విధులు నిర్వహించాలి

## రోగులకు మెరుగైన వైద్యంతో పాటు గౌరవించాలి

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ, జనవరి 13 ప్రభాతవార్త



మర్రిగూడ మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు మర్యాదగా ప్రవర్తించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశాఖ సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య నుండి 30 పడకల ఆసుపత్రిగా మారిన నాటి నుండి వైద్య సేవలు ఎలా ఉన్నాయి? సిబ్బంది కొరత, మౌళిక సదుపాయాలు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల చిత్తశుద్ధితో కంకణబద్ధులై అంకితభావంతో పనిచేయాలని, అలా చేయగలిగిన వారే ఇక్కడ ఉండాలని లేని పక్షంలో వేరే చోటుకు వెళ్లిపోవచ్చని స్పష్టం చేశారు. ప్రజలకు పూర్తిగా వైద్య సేవలు అందించడానికి ఎటువంటి సాంకేతిక పరికరాలు, ఎంత మంది టెక్నికల్, నాన్ టెక్నికల్ స్టాఫ్ అవసరమో ఉన్నదో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సహకరించాలని, సరైన సమయంలో స్పందించడంతో ప్రాణాలను నిలబెట్టవచ్చని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే వైద్య చికిత్స మంచిగా దొరుకుతుందనే నమ్మకం కలిగేలా పనిచేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో మౌళిక సౌకర్యాలు కల్పించే బాధ్యత నాదేనన్నారు. ఇప్పటి నుండి ప్రతి నెలా అటెండెన్స్ రిజిస్టర్ రికార్డు తనిఖీ చేస్తానన్నారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈ పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలి

## జిల్లా వ్యవసాయాధికారి శ్రావణ్‌కుమార్



మిర్యాలగూడ, జనవరి 13 ప్రభాతవార్త

ఎరువులు,పురుగుమందుల విక్రయదారులు ఈ పాస్ ద్వారా విక్రయాలు చేసి రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రావణ్‌కుమార్ ఆదేశించారు. శనివారం పట్టణంలోని శ్రీవెంకటరమణ ఏజెన్సీ, ఎంబి అక్కయ్య, విశ్వామిత్రకెమిల్స్,మణికంఠ ఫర్టిలైజర్స్ షాపులను ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ యాప్లో రికార్డులను పరిశీలించి నివేదికను ఆన్‌లైన్‌లో సమర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించి ప్రతి రోజూ స్టాక్ వివరాలను రికార్డులో నమోదు చేయాలన్నారు. అధికారుల నిర్వహణలో అలసత్వం వహించవద్దని కోరారు. ఈ తనిఖీల్లో ఏఓ సైదానాయక్, ఏఈఓ అజ్మీరా సైదులు నాయక్‌లున్నారు.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన గౌడ సంఘం నాయకులు



చింతపల్లి ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తన నివాసంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు. ప్రతి కల్లుగీత కార్మికునికి అండగా ఉంటానని తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా తెలంగాణ కల్లుగీత కార్మికుల సమన్వయ సంఘాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాలగోని బాలరాజ్ గౌడ్, కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, ఎలుకట్టి విజయకుమార్ గౌడ్, మండల కమిటీ అధ్యక్షులు అనంతుల వెంకటయ్య గౌడ్, జిల్లా కన్వీనర్ పెద్ద జంగయ్య గౌడ్, జిల్లా నాయకులు అనంతుల మల్లేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు అనంతుల పెద్ద మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ, మండల ఉపాధ్యక్షుడు పందుల యాదయ్య గౌడ్, మండల కార్యదర్శి గందు శ్రీను గౌడ్, కోశాధికారి అనంతుల చిన్న మల్లేష్ గౌడ్, పోలేపల్లి గౌడ సంఘం అధ్యక్షులు ముద్దం, కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ ముద్దం కృష్ణయ్య గౌడ్, దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు జిల్లా నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యుడు బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో బొమ్మలరామారం మండలం మర్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి క్రీడల్లో ముందున్న ఎంజా నిషాను ఈ సందర్భంగా సన్మానించారు. క్రీడాకారులు, ప్రజాప్రతినిధులతో కలిసి క్రికెట్ ఆడారు. క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని బీర్ల అయిలయ్య క్రీడాకారులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని పహిల్వాన్ పురంకు చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జాంగా రెడ్డి సౌజన్యంతో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు గెలుపొందినా వారికి మునిపాకు మొదటి బహుమతి రూ.2,116, శ్యామల జ్యోతికి రెండవ బహుమతి రూ.1,516, మూడవ బహుమతి 1,116 చొప్పున ముగ్గురికి అందజేశారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం మండలంలోని వెంకటాపురంకు చెందిన మునుకుంట్ల సత్తయ్య అనారోగ్యానికి గురై శుక్రవారం మృతి చెందడంతో వారి కుటుంబానికి ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత జంగారెడ్డి సౌజన్యంతో రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెఆర్ ఫౌండేషన్ సభ్యులు, కొత్త నర్సింహా, కొత్త రాం చెంద్రమ్, పులివలుపుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# అస్తి కోసం అన్నని హత్య చేసిన నిందితుడి అరెస్ట్

మిర్యాలగూడ క్రైం, జనవరి 13 (ప్రభాతవార్త)

అస్తి కోసం సొంత అన్నని హత్య చేసిన నిందితుడిని శనివారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామానికి చెందిన పట్టేటి సోములుకి నాగయ్య, శ్రీనులతో పాటు కుమార్తె అరుణలున్నారు. వీరికి గ్రామంలో 6గుంటల ఇంటి స్థలం ఉంది. దీన్ని పంచుకునేందుకు అన్న నాగయ్య సహకరించడం లేదు. దీంతో కక్ష పెంచుకున్న తమ్ముడు శ్రీను పాత నేరస్తులైన ఈర్ల మల్లేష్, సతీష్‌లకు డబ్బు అశ చూపి గత నెల 27న నాగయ్యపై ఇనుప రాడ్‌తో దాడి చేశారు. తీవ్ర గాయాలైన నాగయ్య ఉస్మానియాలో చికిత్స పొందుతూ ఈనెల 2న మృతి చెందాడు. చెల్లెలు అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శనివారం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.



నిందితులను గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐతో పాటు ఎస్ఐ నర్సింహులు, కానిస్టేబుల్ శ్రీనివాస్‌లను మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి అభినందించారు.

## సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు: ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జనవరి 13 (ప్రభాతవార్త)



శనివారం స్థానిక 47వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఘని అధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ బహుమతులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణుగో పాల్‌రెడ్డి, కౌన్సిలర్ జావిద్, మాజీ కౌన్సిలర్ గిరి, వాసవి క్లబ్ చైర్మన్ ఒరుగంటి శ్యాంసుందర్, మాశెట్టి మౌనిక, రీజియన్ చైర్మన్ సామ శ్రీనివాస్, వాసవిక్లబ్ ఐపిసి మాశెట్టి శ్రీనివాస్, మిట్టపల్లి విజయ భాస్క ర్‌రావు, చిలుకూరి బాలు, ముప్పి ఉమర్‌అఖిల్, రామకృష్ణంరాజు, మాశెట్టి అశోక్, ఫరూక్, ఫిరోజ్, ఫర్వేజ్, అభిలాష్, కలీం తదితరులు పాల్గొన్నారు.

## మైదానం అభివృద్దికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)

మిర్యాలగూడ, జనవరి 13 (ప్రభాతవార్త)



ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం వాకింగ్‌కు వచ్చిన ఎమ్మెల్యేను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆత్మీయ సన్మానం చేశారు. పదవిలో లేకున్నా గతంలో రూ.10లక్షలు వెచ్చించి కాకతీయ కళాతోరణం ఆర్చి నిర్మించిన ఎమ్మెల్యే సేవాతత్పరతని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామికి ప్రత్యేక పూజలు

మోతె,13జనవరి,(ప్రభాతవార్త):



శ్రీశ్రీ సీతారామ చంద్రస్వామి విగ్రహప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా 16వ రోజు శనివారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున జల బిందెలతో ధ్వజస్తంభానికి నీరు పోసి తమ మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి వద్ద పలువురు ఆసీనులుకాగా, పూజారులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ భక్తులకు పులిహోర ప్యాకెట్‌లను పంపిణి చేశారు.

## ఘనంగా ఉప్పల మన్సూరు 25వ వర్ధంతి

మోతె,13జనవరి,(ప్రభాతవార్త):




మాజీ ఎమ్మెల్యే ఉప్పల మన్సూరు 25వ వర్ధంతి మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఎంసిపిఐ సూర్యాపేట కమిటి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరికొప్పుల వెంకన్న, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డిలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ మన్సూర్ మరణించి నేటికి 25 సంవత్సరాలు అవుతున్నా వారి కుటుంబం సొంత ఇల్లులేక పూరి గుడిసెలో , కూలి పనులు చేసుకుంటూ జీవిస్తూఉన్నారని, గత పాలకులకు,ప్రభుత్వాలకు అనేకసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఆయన విగ్రహాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని అన్నారు. ఆయన మరణానంతరం ఎంసిపిఐయు ఆధ్వర్యంలో సిరికొండ గ్రామంలో అమరజీవి కామ్రేడ్ నూకల వెంకట్రామిరెడ్డి నాయకత్వంలో స్థూపం నిర్మించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి సహకారంతో మన్సూర్ విగ్రహాన్ని ఎంసిపిఐయు ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తాను కాంగ్రెస్‌పార్టీలో ఉన్నప్పటికీ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ,నాలుగుసార్లు ఎమ్మెల్యేగా,సర్పంచ్‌గా 20 సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. తన స్వంత స్థలాన్ని ప్రభుత్వ పాఠశాలకు విరాళం అందించిన మన్సూర్ విగ్రహాన్ని 2016లో తాను సొంత ఖర్చులతో ఏర్పాటు చేశానని మధుసూదన్‌రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మొట్టమొదటిసారిగా వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ,వచ్చే 26వ వర్ధంతి నాటికి సూర్యాపేట జిల్లాలో మన్సూర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఎంసిపిఐ నాయకత్వ వహించాలని, అందుకు అవసరమైతే తన సొంత ఖర్చులతో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి,పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, నూకల ఉపేందర్‌రెడ్డి, రాజిరెడినడ, ఉప్పుల మల్సూరు కుటుంబ సభ్యులు , సిపిఎం నాయకులు కాంపాటి శ్రీను, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బొందుగులలో ఇంటింటికి అయోధ్య అక్షింతల పంపిణీ

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో శనివారం అయోధ్య అక్షింతల వితరణ కార్యక్రమం గడపగడపకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మొదటగా ప్రత్యేక పూజలు చేసి రామనామస్మరణతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఇంటింటికి అక్షింతలు, అయోధ్య ఫోటో, ఆలయ చరిత్ర వివరాలు తెలిపే కరపత్రాన్ని అందజేశారు. 22వ తేదీ జరిగే కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.




## యూనియన్ అధ్యక్షులుగా జూకంటి సత్యం

మిర్యాలగూడ, జనవరి 13 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ పట్టణం రెడ్డికాలనీలో గల శ్రీ భవాని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శనివారం సభ్యులందరూ సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎనుకున్నారు. అధ్యక్షులుగా జూకంటి సత్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుండి సుమారు 10వేల మంది సభ్యులు శ్రీ భవాని బిల్డింగ్ తాపీ సెంట్రింగ్ అండ్ వడ్డెర వర్కర్స్ యూనియన్ ఈ ఎన్నికల్లో సిఐటియు నుండి సోమయ్య, కోడిరెక్క మల్లయ్య,మాజీ అధ్యక్షులు బల్లెం అయోధ్య, శేఖర్‌తో పాటు సుందర్‌నగర్ నాయకులు రాములు,లాలు ఎన్నికకు సహకరించారు.

## రాపోలు శైలజ సేవలు అభినందనీయం ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల

త్రిపురారం,13జనవరి,(ప్రభాతవార్త):



బాలికల విద్యాభివృద్ధిలో విశేష కృషి చేసిన రాపోలు శైలజ సేవలు అభినందనీయం అని కంపసాగర్ ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల తెలిపారు. ప్రప్రద మహిళ ఉపాధ్యాయురాలు జ్యోతిబాపూలే 193వ జయంతి సందర్భంగా హైద్రాబాద్‌లో బిజి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలు అవార్డును రాజ్యసభ సభ్యులు , బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతులమీదుగా ఉపాధ్యాయురాలు శైలజకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రాపోలు శైలజ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని,బాలికలు, మహిళలు విద్యారంగంలో అభివృద్ధి సాధించి సమాజానికి దోహదపడుతుందన్నారు.

## కురుమలు సంఘటిత శక్తిగా ఎదగాలి

రాజాపేట (ప్రభాతవార్త):

వెనుకబడిన వర్గాల్లో బలమైన సామాజిక వర్గమైన కురుమ కులస్తులు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే సామాజిక న్యాయం సాధ్యం అవుతుందని చల్లూరు కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులు గవ్వల నరసింహులు, జూకంటి ప్రవీణ్ కుమార్, దోకె బాలకృష్ణ శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కురుమలు సంఘటితశక్తిగా దిగినప్పుడే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమలకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా నాయకులు కాదూరి అచ్చయ్య, కవిడే మహేందర్, గుంటి కృష్ణ, చల్లూరు కురుమ సంఘం నాయకులు చెట్కూరు కుమార్, బింగి కరుణాకర్, మీస బాలయ్య, మీస బాల మల్లయ్య, చెట్టుకూరి నరసయ్య, చెంచు యాదగిరి, బింగి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాచారం గ్రామానికి రాళ్ల దారే దిక్కు

**...కాంట్రాక్టర్ ఇస్టారాజ్యమా, అధికారుల నిర్లక్ష్యమా**

**..కంకర పోసి వదిలేకడంతో ప్రయాణికుల పాలిట శాపమయ్యింది**

**..ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో అని ప్రజలు వెయ్యికళ్లతో ఎదురు చూస్తున్నారు**




*దేవరకొండ,13జనవరి,ప్రభాతవార్త:*

మండలంలోని తాటికోల్ వెళ్లే రోడ్డు నుంచి కాచారం వెళ్లే రోడ్డుకు మోక్షమెప్పుడో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. తాటికోల్ వెళ్లే రోడ్డు నుంచి కాచారం , మొద్దులకుంట తండా, శక్రు తండా ,బండమీది తండా మీదుగా దేవరకొండ పట్టణం డిండి రోడ్డు వరకు దాదాపు 7 కిలోమీటర్ల దూరం మట్టిరోడ్డును బిటి రోడ్డుగా మార్చడానికి బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు 5 కోట్లకు పైగా మంజూరు చేశారు. కాచారం గ్రామం వరకు 2 కిలోమీటర్ల మేర గత 4 నెలల క్రితం కంకర వేసి చదును చేసిన తరువాత ఎలక్షన్ కోడ్ వచ్చింది.ఆ తరువాత రోడ్డు ఏర్పాటు పనులను మద్యలో నిలిపివేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ రోడ్డు గురించి పట్టించుకునే నాధుడే లేరు. కంకర రోడ్డుపైనే ప్రయాణికులు ప్రయాణం చేస్తూ నరకయాతన పడటంతోపాటు వాహనాలు ధ్వసం అయి ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ద్విచక్రవాహనదారులు, పాదచారులు రోడ్డుపై ప్రయాణం చేయాలంటే బెంబేలెత్తుతున్నారు. పశువులు,మేకలు,గొర్రెలు సైతం ఈ రోడ్డుపై నడవలేక ఇబ్బంది పడుతున్నాయి. ఈ రోడ్డుపై కాచారం గ్రామ ప్రజలతో పాటు తండాలకు నిత్యం ప్రజలు వెళుతుంటారు. రోడ్డు ఇలా ఉండటంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.రోడ్డును తవ్వి పాడు చేశారని , ఈ కంకర రోడ్డుపై వెళ్లాలంటే 4 నెలలుగా నరకయాతన పడుతున్నామని, కనీసం రోడ్డు రోలర్ అయినా తోలండిఅని రైతులు, ప్రజలు ప్రతి రోజు వేడుకుంటున్నారు. సంబందిత అధికారుల పట్టించుకోకపోవడంతో అంతర్యం అంతుచిక్కడంలేదు. 4 నెలలు గడుస్తున్నా పనులు పూర్తి చేయకుండా ఉన్న కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం ఓ కారణమైతే అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికుల పాలిట శాపమైంది.ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని కాచారం గ్రామ ప్రజలతో పాటు తండాల ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తాం

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

*మంథని - ప్రబాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన తరువాత వందరోజుల్లో వాటిని అమలు చేస్తామని చెపా ్రమని దీనిలో భాగంగా రాష్ట్రంలో ఆడపిల్లకు పెండ్లి చేసిన వారికి కళ్యాణ లక్ష్మిపథకం కింద రూ.1లక్షతో పాటు తులం బంగారం అందిస్తామని రాష్ట ్రఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు ఆయన చెకు ్కలను అందించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీచెప్పిన విధంగా చేస్తుందన్నారు. ప్రజలుకాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రభుత్వంలో కూర్చోబెట్టారని తాము చెప్పిన విధంగా ఆడపిల్లకు పెండ్లిచేసిన వారికి పెండ్లి సమయంలో తులం బంగారం అందించే కార ్యక్రమాన్ని త్వరలో రూపొందిస్తామని ఈ పథకం కూడ వంద రోజుల్లో అమలు అయ్యే విధంగా ప్రభుత్వం ప్రణాళికలను తయారుచేస్తుందన్నారు. ఈ సందర్భంగా మంథని మండలంలో 17మంది లబ్దిదారులకు కమాన్‌పూర్ మండలంలో 4గురు. రామగిరి మండలంలో 2, పాలకుర్తి మండలంలో 7 లబ్దిదారులకు ఆయన కళ్యాణ లక్ష్మిచెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్, రామగుండం సీపీ రెమా రాజేశ్వరి, మంథని ఆర్డీవో హనుమనాయక్, ఎంపిపి కొండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అధ క్షుడు అయిలి ప్రసాద్, కమాన్‌పూర్ మండల అద్యక్షుడు వైనాల రాజు, మంథని మున్సిపల్ కౌన్సిలర్లు పెం ద్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, మాజీ సర ్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడాస్పూర్తితో ముందుకు సాగాలి

**- సూరయ్యపల్లిలో ఎస్‌పిఎల్ 6 క్రికెట్ టోర్నమెంటు ప్రారంభం**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*




యువకులు క్రీడాస్పూర్తితో ముందుకు సాగాలని క్రీడల ద్వార మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని సీనియర్ జర్నలిసు ్ట క్రీడాకారుడు మహావాది సతీష్‌కుమార్ అన్నారు. శనివారం మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో ఎస్‌పిఎల్-6 క్రికెట్ టోర్నమెంటును ఆయన స్థానిక సర్పంచ్ భీముని పుష్ప వెంకటస్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గ్రామీణస్థాయిలో ప్రతిభ కనభరుసూ ్త జిల్లా స్థాయిలో, రాష్ట్రస్తాయికి ఎదగాలన్నారు. గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించటానికి అందరు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పలువురు స్పాన్సర్ చేసిన టీషర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మంథని ప్రెస్‌క్లబ్ మాజీ ప్రధానకార్యదర్శి ఆర్ల బాపు, కొమురోజు చంద్రమోహన్, ఉపసర్పంచ్ రాజిరెడ్డి, క్రీడాకరులు ఆర్ల దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు జరగకుండా ముందస్తు నివారణకు ఆవగహన

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



పండుగ రోజులలో దొంగతనాలు జరగకుండా ముందస్తు నివారణకు ఆవగహన కల్పిస్తున్న పెగడపల్లి ఎస్ఐ సతీష్ తెలిపారు. మండల కేంద్రంలో ఆవగహనకు సంబంధిచిన పత్రాలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ అదేశాల మేరకు దొంగతనాలు జరగకుండా ముందస్తు నివారణకు ఆవగహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఆవగహనకై మైక్ ద్వారా అవగహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగకు పలువురు తమ ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లే క్రమంలో పోలీసు శాఖ తెలిపిన సూచనలు పాటించాలని సూచించారు. పండుగకు ప్రజలు అనందోత్సవాలతో జరుపుకోవాలని తమ ఇంటికి తాళం వేసి బట్టల కోనుగోలు కోసం దూర ప్రాంతాలకు, తమ స్వంత ఊళ్లకు వెళ్లే వారు ఇంటి రక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఊళ్లకు వెళ్లే వారు ఇంటిలో ఒకరినైన ఉంచి వెళ్లాలని, ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం అందించినచో ఆయా ఇంటి పరిసరాల పట్ల పోలీస్ పెట్రోలింగ్ చేయాటానికి వీలుంటుందన్నారు. పోలీస్ శాఖ తెలియజేస్తున్న సూచనలు పాటించి దొంగతనాలు జరగకుండా సహకరించాలన్నారు. అనుమానితుల పట్ల, అత్యవసర సమయంలో 100 నంబరుకు డయల్ చేసిచనో పోలీసులు వెంటనే స్పందిస్తారన్నారు. ప్రతి ఒక్కరు దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సత్తయ్య, బ్లూకోర్టు పీసీ ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, నాయకులు బుర్ర రాములు గౌడ్, విష్ణు, శ్రీనివాస్ ఉన్నారు.

## సూర్యాపేట వార్త

# వృద్ధులకు, మహిళలకు చీరల పంపిణీ

*నిడమనూరు, జనవరి 13, ప్రభాతవార్త:*



శ్రీభక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిడమనూరు మండల కేంద్రంలో వృద్ధులకు, మహిళలకు శనివారం చీరలను పంపిణీ చేశారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, ఏఎస్ఐ జోజిలు పాల్గొని చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీభకా ్తంజనేయ సేవా సంస్థ అధ్యక్షుడు సిరి ప్రవక శ్రీనివాసశర్మ, ముఖ్య సలహాదారులు రుద్రాక్షి నరసింహా, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జన్నపాల రమేష్, పీఆర్‌టీయూ జిల్లా నాయకులు పాంపాటి శ్రీనివాస్, మధు, బత్తుల సూరయ్య, బొజ్జ పుల్లయ్య, శ్రీనివాస్, ప్రసాద్, మంగానాయక్, గొల్లపల్లి ప్రభాకర్, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి అఖిల్, వైస్ ప్రెసిడెంట్ శ్యాంకుమార్, గణేష్, సాయి, లిఖిత్, సయ్యద్, జీవన్, కార్యవర్గ సభ్యురాలు నాగశ్రీ, వెంకట్, రావమ్మ, రాములమ్మ, ఎల్లమ్మ, పార్వతమ్మ, కోటమ్మ, రాజమ్మ తదితరులు ఉన్నారు.

# చిన్న మల్లయ్యను పరామార్శించిన మంత్రి శ్రీధర్‌బాబు

*మంథని - ప్రభాతవార్త*

మంథని మున్సిపల్ పరిధిలోని గాంధీచౌక్‌లో ఉంటున్న ఒడ్నాల చిన్న మల్లయ్య గత కొద్ది రోజుల నుండి ఆనారోగ్యంతో చికిత్సపొందుతుండగా శనివారం రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఆయన నివాసానికి వెళ్లి పరామార్శించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు చిన్న మల్లయ్యకు ధైర్యం చెప్పారు. తిరిగి ఆరోగ్యంగా ఉండి కుటుంబానికి అండగా ఉండాలని చెప్పారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఒడ్నాల ప్రవల్లిక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, యెల్లెంకి వంశీ, మూల పురుషోత్తం రెడ్డి, పర్శవేన మోహాన్‌యాదవ్, మాజీ వార్డు సభ్యుడు టక్కెగారి రాధాకృష్ణ, న్యాయవాది లోకే రాధాకృష్ణ తది తరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కొనుగోలు సెంటర్లు మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

*మంథని - ప్రభాతవార్త*

మంథని మండలం పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిన దానిలో తరుగ పేరుతో రైతుల డబ్బులు కాజేసిన రైస్ మిల్లర్లపై విచారణ జరిపి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు రైతు నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి శనివారం వినతి పత్రం అందించారు. ధాన ్యం కొనుగోలు కేంద్రాల ద్వార కొనుగోలు చేసిన వరిధాన్యానికి రైస్ మిల్లు యజమానులు డబ్బులు ఇచ్చేటపుడు 40కిలోల బస్తాకు 4నుండి 5కిలోల తరుగుపేరుతో డబ్బులు కట్‌చేసి చెల్లించారని ఆయన పేర్కొన్నారు. ఈవిషయంలో రైస్ మిల్లర్లు కుమ్మకై రైతుల నుండి లోల రూపాయలు దోచుకున్నారని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని రకాల నిరసనలు చేపట్టినా ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. రైతుల కష్టాన్ని నిలువు దోపిడి చేసిన మిల్లర్లపైన కొనుగోలు కేం ద్రాల నిర్వాహకుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# శుభోదయ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు వేసిన బోగి మంటలు, హరిదాసుల వేషం, ముగ్గులు ప్రతీ ఒక్కరిని ఆలరించాయి.పండుగ పల్లెల్లో చాలా గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తుందని అన్నారు.

# ప్రజలు అభివృద్ధి చేయమని అధికారం ఇస్తే రాష్ట్రాన్ని నట్టేట ముంచారు

### -కేటీఆర్ వ్యాఖ్యలపై ధ్వజమెత్తిన ప్రభుత్వ విఫ్ అయిలయ్య

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి చేయమని అధికారం ఇస్తే తొమ్మిదేళ్ళుగా రాష్ట్రాన్ని నట్టేట ముంచారని ప్రభుత్వ విఫ్, స్థానిక శాసనసభ్యుడు బీర్ల అయిలయ్య ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడిన మాటాలపై ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం యాదగిరిగుట్టలోని తన కార్యాలయంలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అధికారం పోయిందని, మతిభ్రమించి పిచ్చికూతలు కూస్తున్నారని అన్నారు. తండ్రి, కొడుకులు, బావమరుదులు అందరూ కలిసి రాష్ట్రంలో చేసిన అరాచకాలను ప్రజలు చూసి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, మార్పు కోరుకుని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. మీరు ఎన్ని మాటలు చెప్పినా వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కడితే పిల్లర్స్ లీకేజీ, పరీక్షలు పెడితే పేపర్ల లీకేజీ మీ



ప్రభుత్వ హయాంలో జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాజెక్టులపై విచారిస్తుంటే మీరు భుజాలపై తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలను మరొకసారి మోసం చేయడం కోసం ప్రయత్నిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిదర్శనమని, అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

# తుర్కపల్లిలో గడపగడపకు అయోధ్య రామయ్య అక్షింతలు

తుర్క్ పల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలో రామ జన్మభూమి అయోధ్య ట్రస్ట్ నుండి వచ్చిన అక్షింతలను శనివారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో గడపగడపకు పంపిణీ చేశారు. ఉదయం శ్రీ సీతారామచంద్రస్వామి ఆయంలో శ్రీ సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరించి రామాలయం నుండి గ్రామంలో గడపగడపకు స్వామివారి పల్లకి సేవ ఊరేగింపుతో హరే రామ నామ మంత్ర జపంతో గ్రామస్తులు ఇంటింటికి అక్షింతలు పంపిణీ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామివారి పాటలతో భక్తి గేయాలతో స్వామివారి నామస్మరణతో జైశ్రీరామ్ అంటూ తుర్కపల్లి ప్రాంతమంతా మారుమోగింది. అక్షంతలతోపాటు జైశ్రీరామ్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాసికం జగదీష్, పడాల శ్రీనివాస్, రమాకాంత్ శర్మ, దొంకేనా రాజు గౌడ్, కూరెళ్ళ బాలకృష్ణ, ఆకుల వెంకటేష్, ఇమ్మడి అనిల్ కుమార్, ఇమ్మడి సంతోష్, ఇమ్మడి శివకాంత్, ఇమ్మడి చంద్రకాంత్, ఎడవెల్లి అనిల్, ఉప్పల భాస్కర్, వంశీ, సోమోల వెంకటేష్, కందుకూరి అమర్నాథ్, కందుకూరి వేను,



కొక్కొండ లక్ష్మీనారాయణ, ఆకుల సైదులు, మడిగే వెంకటస్వామి, బోయిని క్రాంతికుమార్, కావలి నవీన్, సోమోల మల్లేశం, బొల్లారం రంజిత్, అరిగే మైపాల్, ఆకుల దుర్గాప్రసాద్, కళాసికం భాను, నాగపురి యాదగిరి, నాగపురి కిషోర్, బోయిని కిరణ్, బోయిని అరవింద్, ఆవుల పర్వతాలు, పసుల నర్సింలు ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు పెండెం శ్రీనివాస్, ఆకుల రాజయ్య, దుగ్యాల రవికుమార్, పబ్బోజు రఘురాములు, బొడ్డు కృష్ణ, ఆకుల దేవయ్య, కాసం సురేష్ రెడ్డి, ఎల్లోజు ఆగ చారి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివేకానందుడి మార్గం సదా ఆచరణీయం

ఆలేరు ప్రభాతవార్త:

వివేకానందుడి మార్గం అందరికీ సదా ఆచరణీయమని యువజన అవార్డు గ్రహీత, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తిరునగరి శ్రీనివాస్, ప్రముఖ విద్యావేత్త బండిరాజుల శంకర్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆలేరు వివేకానంద కూడలిలోని వివేకానంద విగ్రహానికి పూలమాలార్పణ అనంతరం స్థానిక శ్రీ రామకృష్ణ విద్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని వారు మాట్లాడుతూ.. మానవ సేవయే మాధవ సేవ అన్న స్వామి వివేకానందుడి మాటలను గుర్తు చేశారు. రక్తదానం చేసి ప్రాణాపాయంలో ఉన్నవారిని కాపాడడం వల్ల మన జీవితం సార్ధకమవుతుందని, యువకులు వివేకానందుడి మార్గంలో నడచి జీవితం సార్ధకం చేసుకోవాలని వారు ఉద్బోధించారు. కార్యక్రమానికి ట్రస్ట్ అధ్యక్షులు బాదం ప్రకాశ్ అధ్యక్షత వహించి జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ట్రస్టు సభ్యులు సూదగాని ఆంజనేయులు, బొక్క మాధవ రెడ్డి, తాడెం పాండు శిబిర నిర్వహణను పర్యవేక్షించారు.



హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ వారు రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో కమటం రమేశ్, దూడల వెంకటేష్, పత్తి సతీశ్, ఆదర్శ్, శ్రీధర్, పాండు, పాఠశాల ఆచార్యులు తరిగొప్పుల రమేశ్, జూకంటి సిద్దులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేష్, మైలబోయిన పావని, దాసి కవిత, పిసికే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి

# కేంద్ర ప్రభుత్వ పథకాలను దేశ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ ప్రభాతవార్త:

దేశంలోని నిరుపేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పతకాలను దేశ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ నోడల్ అధికారి కమలావర్ధన్‌రావు(ఐపీఎస్) అన్నారు. శనివారం మండలంలోని రేడ్లరేపాక గ్రామంలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, కిసాన్ సమ్మాన్‌నిధి, ఉజ్వల యోజన, పోషన్ అభియాన్, ఆయుష్మాన్ భారత్, జన్ ఆరోగ్య యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్, జన్ ఆరోగ్య యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, జల్ జీవన్ మిషన్, ముద్ర యోజన వంటి పతకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక అభివృద్ధి సాధించాలని ప్రజలకు సూచించారు. అనంతరం రైతులకు డ్రోన్ ద్వారా పంటలకు వ్యవసాయ ఏరువుల పిచికారిపై మోడల్ పిచికారిపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ పతకాలతో కూడిన వికాసిత్ భారత్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పరిపూర్ణచారి, ఇంచార్జి జిల్లా ఉప వైద్యాధికారి సుమన్ కళ్యాణ్, మదర్ డైరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేశం యాదవ్, మండల నోడల్ అధికారి సుజల, ఏపీఎం జాని, కందుల నరేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవభారత్ యూత్ అసోసియేషన్‌కు గౌటె ఫౌండేషన్ క్రికెట్ కిట్టు పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో నవభారత్ యూత్ అసోసియేషన్ వారికి శనివారం గౌటే ఫౌండేషన్ తరపున క్రికెట్ కిట్‌ను అందజేశారు. అట్టి కిట్‌ను గౌటి లక్ష్మణ్ అసోసియేషన్ సభ్యులకు అందించారు. క్రీడలలో ప్రోత్సాహం అందించేందుకు తనవంతుగా మున్ముందు సహకరించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా గౌటే ఫౌండేషన్ లక్ష్మణ్‌కు నవభారత్ యూత్ అసోసియేషన్ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీశైలం, రాజాపేట ఎంపీటీసీ దాచెపల్లి రాజు, రాంగుల శ్రీను, పెద్దోళ్ల ప్రభాకర్, కోయ మధు, కోయ జాన్, బాలరాజు, సున్నం బట్టి రాజు, గౌటే అరుణ్, బాచి, కాకర్ల భరత్, గుర్రం శ్రవణ్, గొల్లపల్లి సాయి, ఎండి.ముబారక్, కొంక భాస్కర్, పుంటి కూర చింటూ, సగ్గు ఆంజనేయులు, లక్ష్మణ్, ఎర్రబాబు, గాండ్ల వెంకటేష్, కరుణాకర్, మహేష్, కమలాకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి హరిదాసు వారసత్వాన్ని కొనసాగిస్తున్న భాగ్యలక్ష్మి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రానికి చెందిన భాగ్యలక్ష్మి తన తండ్రి రేపాక మురళి హరిదాసు వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తుంది. రేపాక బుచ్చయ్య నుండి వారసత్వంగా వచ్చిన హరిదాసు వృత్తిని రేపాక మురళి 45 సంవత్సరాల పాటు నిర్వహించారు. అనారోగ్య కారణంగా ఇలాంటి ప్రభుత్వ సహాయ సహకారాలు ప్రోత్సహం అందుకుండానే మురళి చనిపోగా కూతురు భాగ్యలక్ష్మి తండ్రి వృత్తిని బాధ్యతాయుతంగా తీసుకొని ఏడు సంవత్సరాల నుండి కొనసాగిస్తూ వస్తుంది. ధనుర్మాసంలో గ్రామంలో వేకువజామున ప్రజలను మేలుకొలుపుతూ గోదాదేవి వచనాలతో పాటలు పాడి తన తండ్రి ఆశయాన్ని వృత్తిని చేపడుతూ వస్తుంది. గోదావరి చరిత్ర, శ్రీకృష్ణుని చరిత్ర, పాశుర పాఠనాలు గావిస్తూ గ్రామంలో భాగ్యలక్ష్మి పర్యటిస్తుంది. తన తండ్రి మురలి సేవను గ్రామస్తులు గుర్తు చేస్తూ భాగ్యలక్ష్మికి వస్తూ, నగదురుపేనా తోచినంతగా ఇస్తున్నారు. గతంలో తన తండ్రి పాడిన పాటలను ప్రత్యేకంగా క్యాసెట్ రూపంలో కూడా ఈ మాసంలో ఉదయాన్నే భాగ్యలక్ష్మి గ్రామస్తులకు వినిపిస్తున్నారు. పాటలు రూపంలో తన తండ్రి సజీవంగానే ఉన్నాడని భాగ్యలక్ష్మి సంతోషంగా తెలుపుతోంది. తీవ్రమైన చలిలోనూ కీర్తనలు ఆలపించడం ఏమాత్రం ఇబ్బంది కావడం లేదని భోగి, మకర సంక్రాంతి రోజుల్లో గృహ సందర్శన చేస్తుండడంతో గ్రామస్తులు తోచినంత సహకారం అందిస్తున్నారని, సత్కరిస్తున్నారని ఆమె తెలిపారు. కాగా గతంలో మాదిరిగా ప్రజల నుండి ఆశించినంత ప్రోత్సాహం సహకారం అందడం లేదని భాగ్యలక్ష్మి తెలిపారు. రేపాక కుటుంబం మూడు తరాల వారు రాజాపేటలో ధనుర్మాసంలో హరిదాసు నామ కీర్తనలు చేయడం గ్రామానికి ప్రజలకు ఎంతో శ్రేయస్కరమని గ్రామస్తులు చెబుతున్నారు.

# అయోధ్య అక్షింతల పంపిణీ

రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలో శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో అందించిన అయోధ్య శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ అక్షింతలను శ్రీరామ భక్తులు శనివారం రుద్రంగి మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య అక్షింతల పంపిణీకి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారని తెలిపారు. అయోధ్యలో జనవరి 22న నిర్వహించే శ్రీరాముడి ప్రతిష్టపన అనంతరం అక్షింతలను అశీర్వచనంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు అభిలాష్, వెంకటుష్, నర్స రెడ్డి, రమేష్, ప్రభాకర్, శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా దుకాణాలపై ఎక్సైజ్ దాడులు అమానుషం

నేరేడుచర్లటౌన్ జనవరి 13 ప్రభాతవార్త

హిందువుల ప్రత్యేకమైన పండుగ సంక్రాంతికి బెల్లంతో కూడిన పిండివంటలు చేసుకోకుండా బెల్లం విక్రయాలపై కిరాణా దుకాణాలపై ఎక్సైజ్‌శాఖ దాడులు చేయడం అమానుషమని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. శనివారంఆయన నేరేడుచర్ల సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతూ ఇతర మతస్థుల పండుగలకు ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు, బట్టలు, బిర్యానీలతోపాటు ఇస్తుంటారని,అయితే అందుకు అభ్యంతరం లేదని కేవలం హిందువుల పండుగలు జరిగే సందర్భంలో బెల్లం అమ్ముకాలు జరపవద్దని, బెల్లం అమి మ్రితే సారాయి తయారు అవుతుందనే నెపంతో కిరాణా దుకాణాలపై ఎక్సైజ్‌శాఖ దాడిచేసి బెల్లం అమ్మకాలపై ఉక్కుపాదం మోపడం సమజసంకాదన్నారు. హిందువులు పండుగలకు పిండివంటలు చేసుకోకుండా అడ్డుగా నిలవడం సమంజసం కాదన్నారు. తెల్లరేషన్ కార్డ్ కలిగిన ప్రతి హిందు కుటుంబానికి 2కేజీల బియ్యంతోపాటు 2కేజీల నూనె, ప్యాకెట్



బియ్యం,పిండి లాంటి వస్తువులతో కూడిన సంక్రాంతి కిట్ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అమరారావు పున్నయ్య, అఖిల భారత యువజనసమాఖ్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## పెరికసంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మావతి

నేరేడుచర్లటౌన్ జనవరి 13 ప్రభాతవార్త



నేరేడుచర్లలో పెరికసంఘం నూతన క్యాలెండర్‌ను శనివారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, పెరికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కటికం లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు కీతా భద్రయ్య, ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి జనార్ధన్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిగడాల సైదులు, మీడియా ఆర్గనైజింగ్ ప్రతినిధి సుందరి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కీత కనకరావు, మర్లేపల్లి సైదులు, పిన్నెల్లి కోటేశ్వరరావు, ప్రచార కార్యదర్శి దొంగరి వెంకన్న, గౌరవ సలహాదారులు బొలిశెట్టి రామ్మూర్తి, కార్యవర్గసభ్యులు ముత్తినేని శ్రీనివాస్, బొలిశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇవి ఎలక్ట్రిక్ బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నేరేడుచర్లటౌన్ జనవరి 13 ప్రభాతవార్త

నేరేడుచర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇవి ఎలక్ట్రిక్ బైక్ షోరూంను శనివారం కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బైక్‌కు ఉపయోగించడం వలన కాలుష్యాన్ని నివారించవచ్చని దీనిని గమనించి ప్రజలు ఎలక్ట్రిక్ బైక్‌లను వినియోగించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల కాంగ్రెస్‌పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాష్, నూక ల సుగుణమ్మ, రణపంగ నాగయ్య, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, అలక సరిత, షేక్ బాషా, కుంకు సులోచన, షేక్ షహనాజ్, బెట్టెతండా సర్పంచ్ మాలోతు మోతీలాల్,గరిడేపల్లి మాజీ ఎంపిపి పైడిమర్రి రంగనాథ్, కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, కట్ల రామారావు, కొణతం సీతారామరెడ్డి, పాండునాయక్, తాళ్ల సురేష్‌రెడ్డి, రాచకొండ అజయ్, చింతమల్ల సైదులు, గజ్జల కోటేశ్వరరావు, యలంచెరువు



రవీందర్‌రెడ్డి, కటికం రమేష్, నరసింహారావు, అంతటి శ్రీను, త్రిపురం అంజన్‌రెడ్డి, రామకృష్ణ, నక్క రమాదేవి, మచ్చ శ్రీను, ఎలక్ట్రిక్ బైక్ షోరూం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పుష్పాభిషేకం

మేళ్లచెరువు జనవరి 13 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్స వ కార్య క్రమాల్లో భాగంగా పుష్పాభిషేకములు, సహస్రనామ అర్చనలు, 30వభాగం తిరుప్పావై పాశురపఠనములు, ప్రవచనములు, కుం కుమార్చనలు, సప్తహారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో 13,656 దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తి

మేళ్లచెరువు జనవరి 13 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, తహసీల్దార్ జ్యోతి మాట్లాడుతూ మండలంలోని 14 గ్రామపంచాయితీలపరిధిలో వచ్చిన ప్రజాపాలన, అభయహస్తం, ఆరు గ్యారంటీల పథకంలో 13,656 దరఖాస్తులు ప్రజలనుండి అందాయని శుక్రవారం సాయంత్రానికి పూర్తిగా 13,656 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పేర్కొన్న ఫార్మట్‌లో వివరాలన్నింటిని దరఖాస్తుల్లో చూసి ఒక్కొక్కటిగా నమోదు చేశామని, దరఖాస్తులన్నీ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఈనెల 17వరకు పూర్తి చేయాల్సి ఉందని, నాలుగు రోజులు ముందుగానే పనులు వేగవంతంచేసి ఆన్‌లైన్ నమోదును పూర్తి గావించామని తెలిపారు. శ్రద్ధ, పట్టుదలతో పనిచేసిన సిబ్బంది అబ్దుల్‌రహమాన్, చక్రవర్తి, కృష్ణ, సందీప్, అశ్వని, కృష్ణవేణి, వెంకటేష్, రాజశేఖర్, నర్సింహారావు, రాంబాబుతోపాటు అన్ని గ్రా మ పంచాయితీల కార్యదర్శులను, కార్యాలయ సిబ్బందిని అభినందించారు.

## పిచ్చయ్య ఆశయసాధనకు కృషి చేయాలి -సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 13 ప్రభాతవార్త




పారుపల్లి పిచ్చయ్య ఆశయసాధనకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురంగ్రామంలో సీపిఎంపార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పారుపల్లి పిచ ్చయ్య 21వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి సిపిఎం నాయకులు పూలమాలవేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ పిచ ్చయ్య మరణించి 21 సంవత్సరాలు గడిచి ందన్నారు. నాటి కాలంలో ప్రజా సమస్యలపై ఎత్తి న జెండా దించ కుండా అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిన వ్యక్తి కామ్రేడ్ పిచ ్చయ్య అన ్నారు. సిపిఎంపార్టీ మాజీ ఎమ్మెల్యేలు అరిబండి లక్ష్మీనారాయణ, జూలకంటి రంగారెడ్డిలు ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు సలహాలు, సూచనల మేరకు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి మాదూరి నరసింహాచారి, మండలకమిటి సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనరసింహ, శాఖమూరి శేషగిరిరావు, తంగెళ్ల గోవరాజు, వెంగళ్‌రెడ్డి, నారాయణరెడ్డి, శాకమూ రి శశికళ, పారుపల్లి పూర్ణావతి, సంజీవరెడ్డి, వెంగల్‌రెడ్డి, మట్టారెడ్డి, కట్ట చినగోపాలరావు, కట్ట కృష్ణారావు, బిందువెంకటేశ్వర్లు, పారుపల్లి శ్రీను, పోలబోయిన సురేష్, శాఖమూరి కృష్ణమూర్తి, కుక్ కడపు స్వామి, పిచ ్చయ్య కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి

నేరేడుచర్లటౌన్ జనవరి 13 ప్రభాతవార్త




లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు లయన్ మెల్విన్‌జోన్స్ జయంతిని శనివారం నేరేడుచర్లలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ ఆర్టీసీ సౌజన్యంతో 100మంది దివ్యాంగులకు లయన్స్‌క్లబ్ ఆర్థిక సహాయంతో ఉచిత బస్‌పాస్‌లను అందజేసి పంపిణీ చేసిన సందర ్భంగా క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధులు మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ స్థాపించిన లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థలో ప్రస్తుతం 15లక్షల మంది క్లబ్ సభ్యులు సుమారుగా 50వేల క్లబ్‌లు ప్రపంచవ్యాప్తంగా సుమారు 210 దేశాలలో సమాజానికి విరివిగా సేవే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ సేవలు అణగారిన వర్గాలకు, భూకంపాల తాకిడికి, వరద బాధితులకు, పాఠశాలలకు, ఆరోగ్యం క్షీణించిన పేదలకు సేవలందిస్తుందని తెలిపారు. ప్రపంచ దేశాలలో అగ్రభాగాన ఉండి సమాజానికి సేవలందించడం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, క్లబ్ సభ్య లు మాతంగి సైదులు, గంట రంగారెడ్డి, చిత్రం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

<u>కొండమల్లేపల్లి 13 ప్రభాతవార్త</u>

నేటి యువత అన్ని రంగాల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో గల విద్యుత్ స్టేషన్ ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం వేమన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు స్నేహాభావాన్ని, శారీరక ధృఢత్వాన్ని, మానసిక ఆరోగ్యాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంసింగ్‌నాయక్, కొల్‌మంతల్‌పహాడ్ సర్పంచ్ రవినాయక్, చెన్నారం మాజీ సర్పంచ్



లాలునాయక్, ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, మూడావత్ మంగ్యానాయక్, ఏకుల సురేష్, మల్లేష్ యాదవ్, నాగరాజు నాయక్, ఖదీర్, సేవనాయక్, రమేష్‌నాయక్, శంకర్‌నాయక్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశుల్య సేవలు అభినందనీయం

### -తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

<u>తుంగతుర్తి, జనవరి 13 ప్రభాతవార్త:</u>

సమాజంలో ఆర వ్యైశ్యులు చేస్తు్న సేవలు మరువలేనివని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు, యువతకు ముగ్గుల పోటీ నిర్వహించి బహుమతి ప్రధానం ఎమ్మెల్యే చేతల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం మండల ఆర్యవైశ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి నుండి నేటి వరకు సమాజంలో ఆర్యవైశ్యులు పేద ప్రజలకు సేవలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్యులకు ఉన్నటువంటి స్థలం చుట్టూ ప్రహారీకి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మహిళా కాంగ్రెస్



అధ్యక్షురాలు తిరుమల ప్రగఢ అనురాధకిషన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు ఓరుగంటి సత ్యనారాయణ, పాలవరపు వెంకన్న, మహిళ అధ్యక్షురాలు తల్లాడ సూర్యకళ, తల్లాడ కేదారి బండారు దయాకర్, అనూక్, రేతినేని శ్రీనివాస్, మడ్డి కృష్ణమూర్తి, గంగరాజుయాదవ్, రాంబాబు, నరేష్, అక్కినపల్లి రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య, భాస్కర్, పీఈటీలు సుభాషిని, కృష్ణవేణి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

<u>శాలిగౌరారం 13 ప్రభాతవార్త</u>



శాలిగౌరారం మండలం తిరుమ్మలరాయినిగూడెం గ్రామంలో శ్రీమన్నారా యణ స్వాముల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సుదర్శన హోమం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎర్ర రణీల యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు కందల సమరంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, మండల కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## శిరీష మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్

<u>మాడ్గులపల్లి, జనవరి 13:</u>



మండలంలోని తోపుచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని గున్‌రెడ్డిగూడెంకు చెందిన గున్‌రెడ్డి శిరీష(30) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల నుంచి సమాచారం అందుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శనివారం తోపుచర్ల గ్రామంలో మృతురాలు గున్‌రెడ్డి శిరీష మృతదేహాన్ని సందర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ ్యలను పరామర్శించారు. ఈ కార ్యక్రమంలో మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ పుల్లెంల సైదులు, గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదగిరి, నాయకులు ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, కట్టా శ్రీనివాస్‌రెడ్డి, గమిని నిరంజన్, బట్టు మాధవరెడ్డి, సంకలమద్ది మధుసూదన్‌రెడ్డి, కట్టా రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

<u>హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 13ప్రభాతవార్త</u>



రాష్ట్ర ప్రజలకు, హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్ జ్, మాజీ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సం క్రాంతిపండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితా లలో మకర సంక్రాంతి పండుగ సుఖసంతోషాలు నింపాలని కోరు కున్నారు. మకరరాశిలోకి సూ ర్యుడు ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమన్నారు. ఈ సంక్రాంతి ప్రజల జీవితాలలో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు నింపాలని, నూతన వెలుగులు సరికొత్త విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరిసంపదలతో, భోగభాగ్యాలతో తులతూగాలన్నారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా

## ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా భోజన సదుపాయం

<u>పెద్దవూర, జనవరి 13 ప్రభాతవార్త:</u>



పెద్దవూర మండలం జయరాం తండా గ్రామానికి చెందిన రమావత్ సామ కాలం చేశారని తెలుసుకున్న బీజేపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ శ్రీమతి కంకణాల నివేదిత రెడ్డి ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా వచ్చినటు వంటి బంధుమిత్రులకు భోజన సదుపాయాన్ని శనివారం కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ద్వారా పేదలను ఆదుకోవడంలో మరింత ముందు ఉంటుందని తెలిపారు. నేనున్నానంటూ భరోసా కల్పించడం, మనోధైర్యం, మానవ సేవే మాధవ సేవ అంటూ మానవత్వంలో ప్రత్యేక చాటుతూ అండగా ఉంటా అని విధాలా ఆదుకుంటా అని ఎస్ఎస్ఆర్ ఫౌండేషన్ చేయూతనందిస్తుందని తెలిపారు.

## సంక్రాంతి ముగ్గులలో తెలంగాణ సంస్కృతి కనపడుతుంది

<u>హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 13 ప్రభాతవార్త</u>



సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు వేసిన ముగ్గులలో తెల ంగాణ సంస్కృతి గొప్పతనం కన పడుతుందని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ మున్సిపాల్టీపరిధిలోని 13వ వార్డులో నిర్వహించిన సం క్రాంతి పండుగ ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. వార్డు ప్రజలకు, సోదరీమణులైన అడపడుచులందరికీ ఈ సందర్భంగా సం క్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార ్యక్రమంలో నిర్వాహకులు దేవరం అనిత ప్రభాకర్‌రెడ్డి దంపతులు, కౌన్సిలర్ రాజనాయక్, జక్కుల శంభయ్య, మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ బలరాంరెడ్డి, బెల్లంకొండ వెంకటనారాయణ, ముక్కంటి పాల్గొన్నారు.

## జోడో న్యాయ యాత్రకు శుభాకాంక్షలు తెలపిన ఎంపిపి

<u>కొండమల్లేపల్లి 13 ప్రభాతవార్త</u>



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ జనవరి 14 నుండి మణిపూర్‌లో తౌవ్‌బాల్ జిల్లా నుండి రెండవ విడత చేపడుతున్న భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతం కావాలని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో న్యాయ యాత్రకు శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ గాంధీ సాహసోపేతంగా చేపడుతున్న భారత్ జోడో న్యాయ యాత్రలో భారతదేశ ప్రజల కష్టాలను సమస్యలను తెలుసుకొని వారికి న్యాయం చేయడం కొరకే ఈ యాత్రను నిర్వహిస్తున్నారని దేశ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఈ న్యాయ యాత్ర 67 రోజుల పాటు మొత్తం 6713 కిలో మీటర్లు కొనసాగి మార్చి 20న ముంబాయిలో ముగుస్తుందని అన్నారు.

## రనజ నాయక్ మృతి బాధాకరం

<u>కొండమల్లేపల్లి 13 ప్రభాతవార్త</u>

దంజిలాల్ తండాకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రనజ నాయక్(62) మృతి బాధాకరమని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దస్రునాయక్ అన్నారు. రనజ నాయక్ అనారోగ్య కారణంతో శనివారం మృతి చెందారు. దస్రునాయక్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల అనంతరం స్థానిక సర్పంచ్ రమావత్ లలిత భీంసింగ్ గ్రామస్తులకు సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కిషన్ నాయక్, రాము నాయక్, కృష్ణ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి రోడ్లపై సమీక్ష సమావేశం

**మునుగోడు జనవరి 13 ప్రభాతవార్త**

మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర ్గంలోఉన్న పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి రోడ్ల అభివృద్ధి కనెక్టివిటిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో నల్లగొండ, యాదాద్రి జిల్లాల పంచాయతీరాజ్, రోడ్లు, భవనాల శాఖ అధికారులు పా ల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నియోజక వర్గం నుండి జాతీయ రహదారులకు కనెక్టవీటి, రోడ్ల అభివృద్ధి, పంచాయతీరాజ్ నుండి ఆర్అండ్‌బికి కన్వర్షన్ చేసుకొనే రోడ్లు, వాటికి సంబంధించిన ప్రపోజల్స్‌తోపాటు చండూరు, చౌటుప్పల్ మున్సిపాల్టీలలో రోడ్ల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. నల్్లగొండ జిల్లాపరిధిలో ఉన్న కచలాపురం- వెలిమినేడు, తాస్కానిగూడెం - చండూరు, అంతంపేట - శివన్నగూడెం రోడ్లపై పంచాయితీరాజ్ నుండి ఆర్అండ్‌బికి కన్వర్ట్ చేసుకొని డబుల్ రహదారులు చేయాలని, దీనికి సంబంధించిన ప్రపోజల్స్ పొందాలని అధికారులను ఆదేశించారు. బంగారిగడ్డ నుండి నాంపల్లి వరకు కల్వర్ట్ పనులు. ముష్టిపల్లి - మల్లేపల్లి వరకు డబుల్‌రోడ్డు నిర్మాణానికి ప్రపోజల్స్, మునుగోడు నియోజకవర్గకేంద్రం ఉట్టిపడేలా ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలి. నల్లగొండ, చండూరు ర



హదారిలో డివైడర్ ఏర్పాటు, డ్రైనేజీ, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, యాదాద్రి జిల్లాపరిధిలో కొయ్యలగూడెం- దేవులమ్మనాగారం- పీపాల్‌పాడు, గుడిమల్కాపూర్ -సర్వే ల్- గుజ్జ -పలివెల, జనగాం- ఆరుట్ల- మంచాల- ఇబ్రహీంపట్నం రహదారులను పంచాయితీరాజ్‌నుండి ఆర్అండ్‌బికి కన్వర్షన్ చేయడానికి ప్రపోజల్స్, చౌటుప్పల్ - సంగేమ్, చౌటుప్పల్- వలిగొండ ఫోర్‌వే లైన్ల కోసం ప్రపోజల్స్ పంపాలని ఆదేశించారు.

# కంప్యూటరీకరణను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్





**కట్టంగూర్, జనవరి 13,ప్రభాతవార్త**

ప్రజాపాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) హేమంత్ కేశవ్‌పాటిల్ పేర్కొన్నారు. శనివారం మండల తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల కంప్యూటరీకరణను ఆయన పరిశీలించారు. ఈసంద ర్భంగా డేటా ఎంట్రీ చేస్తున్న వారికి పలు సూచనలు చేశారు. అనంతరం నిర్వ హించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఈ ఒక్కరోజునే కంప్యూ టరీ కరణ చేయాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా త్వరలో జరుగున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎన్నికలతో పాటు, పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్ల నమోదు, కంప్యూటరీకరణ వంటి అంశాలపై మండల తహశీల్దార్‌తోపాటు,రెవెన్యూ, బిఎల్‌ఓలు, కంప్యూటర్ ఆపరేటర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదుపై పలు సలహాలు,సూచనలు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ డొంకెన స్వప్న, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, డిప్యూటీ తహశీల్దార్ జూకూరి సుకన్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సిరిగిరి కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఉపాధిహామి సామాజిక తనికీ 13వ ప్రజా వేదిక

**చండూరు,13జనవరి,ప్రభాతవార్త:**

ఉపాధిహామి సామాజిక తనికీ 13వ ప్రజా వేదిక ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్ , ఎంపిడివో భూక్యా నాయక్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. గట్టుప్పల నెర్మట, తుమ్మలపల్లి, శిర్దేపల్లిలలో టిఏ యాదయ్య చేతివాటం ప్రదర్శించి అనేక అవకతవకలకు పాల్పడినట్లు తెలిపారు.ఇతని గ్రామాలలో అనేక అనేక అవకతవకలు తలెత్తాయని,గత సంవత్సరం సైతం లక్షలలో అవకతవకలు షార్ట్ రావడం గమనార్హం.ఎలాంటి మార్పు రాకపోగా, సంత కాలు లేకుండా బిల్స్ పేమెంట్ చేసినట్లు, ఫిష్ పాండ్‌లో ఉపాధి కూలీలు కాకుండా జెసిబితో మట్టి తోడినట్లు సమాచారం.2012నుండి ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో ఆయన ఆయన ఆడింది ఆట పాడింది పాటగా సాగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఒకే కుటుంబంలో 2 జాబ్‌కార్డులు, ఇష్టాను సారంగా బిల్లులు, సంతకాలు, రికార్డులు మెయింటెయిన్ చేయకపోవడం, తదితర ఆరోపణలు ఉన్నట్లు కార్యక్రమంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారి నవీన్ కుమార్, మహ్మద్ గౌరీ, చకిలం వేణుగోపాల్‌రావు, దివిఓ ముత్తయ్య, ఎస్ఆర్పీ ఉపేందర్‌రెడ్డి ,అసిస్టెంట్ పిడి గౌతమి,విజిలెన్స్ ,ఏఈ రమేష్ ఏపివో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్‌లు ,తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లపై కేసు నమోదు

**దేవరకొండ,13జనవరి,ప్రభాతవార్త:**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు. మండలంలో శనివారం ఉదయం తాటికోల్ వాగునుంచి 2 ఇసుక ట్రాక్టర్లు ముదిగొండ వాగునుండి ఒక ట్రాక్టర్ ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం మేరకు పట్టుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ,13జనవరి,ప్రభాతవార్త:**

రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని శనివారం హైద్రాబాద్‌లో వారి నివాసంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి కొరకు భారీ మొత్తంలో నిధులు కేటాయించాలని మంత్రి వెంకట్‌రెడ్డిని కోరినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిదంగా మంత్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.



## భూవివాదాల కేసులలో ఎదురయ్యే సమస్యలకు ,న్యాయపరమైన అంశాలపైన అవగాహన

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**




జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా యస్.పి చందనాదీప్తి అధ్వర్యంలో పోలీస్ అధికారులకు సీనియర్ లా ఫ్యాకల్టీ న్యాయవాది ఏపురి రాములుచే భూ వివాదాల సంబంధిత కేసులలో చట్టపరంగా దర్యాప్తులో అనుసరించవలసిన విధానం, భూసంబంధిత సమస్యలు ఎదురైతే పరిమితి లోపు చేయవలసిన,చేయకూడని చట్టపరమైన అంశాలు, దస్తావేజులు అగ్రిమెంట్ల వివరాలు,రెవిన్యూ చట్టాలు, పోలీస్ పరిధిలో సివిల్ విషయాలలో తీసుకోవలసిన చర్యల పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ సోమ్‌నారాయణ్‌సింగ్, నల్లగొండ డిఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి,మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, డి.సి.అర్.బి డిఎస్పీ సైదా, జిల్లాలోని సిఐలు, మరియు యస్.ఐలు పాల్గొన్నారు.



## పాలస్తీనాకు సంఘీభావం తెలుపుదాము

**నకిరేకల్, జనవరి 13,ప్రభాతవార్త**




యుయన్‌ఓ తీర్మానం ప్రకారం పాలస్తీనా భూభాగం నుండి ఇజ్రాయిల్ వైదొలగాలి..యుద్ధాలు ఆపండి ప్రపంచ శాంతిని నెలకొల్పండి..అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా పాలస్తీనాకు సంఘీభావంగా జరుగుతున్న ప్రదర్శనలో భాగంగా నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నుండి ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు. ఈప్రదర్శనలో హ్యూమన్ రైట్స్ ఫోరం జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినేపల్లి వీరస్వామి, బాధ్యులు నంద్యాల హరిందర్, సులోచన, జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, జెవివి జిల్లా కన్వీనర్ వంటపాక నగేష్, ఉపాధ్యాయ సంఘ బాధ్యులు యాకుబ్ అలీ, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఫహీమ్, విధుల, విశాల్, షేక్ లతీఫ్, మొహమ్మద్ బబ్లూ, మొహమ్మద్ ఖలీల్, అబ్దుల్ రషీద్, ముఫ్తీ, మౌలానాలు పాల్గొన్నారు.

## వ్యవసాయ పంపుసెట్లకు జియో ట్యాగింగ్ లేదు : డీఈ తిరుపతి

**కోరుట్ల, ప్రభాతవార్త**

వ్యవసాయ పంపుసెట్లకు జియో ట్యాగింగ్ లేదని మెట్‌పల్లి డివిజినల్ ఇంజనీరు పి.తిరుపతి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ వ్యవసాయ వినియోగదారులు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, అసత్య ప్రచారాలకు నమ్మవద్దన్నారు. సబ్ స్టేషన్ పరిధిలోగల 11కెవీ ఫీడర్లపై నియంత్రికలు మాత్రమే అనుసంధానం చేశామని, వ్యవసాయ పంపుసెట్లకు లేదని స్పష్టం చేశారు. గతంలో ప్రారంబించిన 2021 ట్రాన్స్‌ఫార్మర్‌ల మ్యాపింగ్ ప్రక్రియ మాత్రమే చేపట్టామన్నారు.

# జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్..

### ఫాస్ట్‌ట్యాగ్‌లో సరిపడ డబ్బులు లేక మొరాయించడంతో టోల్‌గేట్ వద్ద భారీగా వాహనాల లక్కారం, పంతంగి టోల్‌ప్లాజాలను సందర్శించి ట్రాఫిక్‌ను పరిశీలించిన సిపి సుదీర్‌బాబు

### రాకపోకలను సులభతరం చేసిన ఎసిపి మొగిలయ్య

**చౌటుప్పల్, జనవరి 13 ప్రభాతవార్త**

సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న సీమాంధ్రులు కుటుంబ సభ్యులతో కలిసి స్వస్థలాలకు వెళ్తున్న సందర్భంగా శనివారం హైద్రాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులతో కిటకిటలాడింది. కిలో మీటర్ల దూరం వాహనాలు పేరుకపోయాయి. గంటలు గడిస్తే తప్పా టోల్ గేట్ దాటే పరిస్థితి లేకుండా పోయింది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో ఉంటున్న సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు ప్రత్యేక వాహనాలను తీసుకుని స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. ఆది, సోమవారాల్లో భోగి, సంక్రాంతి పర్వదినాలు కావడంతో ఆంధ్ర, కోస్తా ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ఇంటి బాట పట్టారు. హైద్రాబాద్ నుంచి తెల్లవారుజాము నుంచే వాహణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని చౌటుప్పల్ ఎసిపి మొగిలయ్య ఆధ్వర్యంలో పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా తంగడపల్లి చౌరస్తా, వలిగొండ క్రాస్ రోడ్డుల వద్ద ఉన్న రోడ్ క్రాస్‌లో బారికేట్లు ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. సాయంత్రం రాచకొండ పోలీస్ కమిషనర్ సుదీర్‌బాబు లక్కారం, పంతంగిలోని టోల్‌ప్లాజాలను సందర్శించి జాతీయ రహదారిపై రాకపోకలను పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, టోల్‌ప్లాజా మేనేజర్, సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణపై సమీక్షించి పలు సూచలను చేశారు. శనివారం ఉదయం ఓ దశలో చౌటుప్పల్ పట్టణం దాటేందుకే గంట సమయం పట్టింది. టోల్ ప్లాజా వద్ద సంక్రాంతి పర్వదినం కావడంతో తెల్లవారు జాము నుంచే హైద్రాబాద్ వైపు నుంచి విజయవాడ, గుంటూరు వైపు భారీ ఎత్తున వాహనాలను వెల్లడం ఆరంభమయ్యాయి. కొన్ని వాహనాలకు ఫాస్ట్‌ట్యాగ్‌లో సరిపగ్గ డబ్బులు లేక, టోల్ మొరాయించడంతో వాహనాలు టోల్‌గేట్ దాటేందుకు భారీగా సమయం పడుతుంది. పండుగ కోసం ఆనందంతో బయలుదేరిన ప్రయాణికులంతా రహదారిపై పిల్లలతో నానా ఇక్కట్లకు గురయ్యారు. రాజదాని ప్రాంతం దాటిన తర్వాత భారీ ట్రాఫిక్ ఉడటంతో జాతీయ రహదారిపై ఉన్న ప్రతి హోటల్ వద్ద భారీగా వాహనాలను నిలిపి టిఫిన్స్, భోజనాలు చేసి తిరిగి ప్రయాణం సాగించారు. మండలంలోని ప్రతి గ్రామ స్టేజి వద్ద, యూ టర్న్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు.





# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



**ప్రభాతవార్త, సూర్యాపేట**

ప్రజలకు రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. సంస్కృతి సంప్రదాయాలతో పండుగను జరుపుకోవాలన్నారు. సంక్రాంతి ప్రజల జీవితాల్లో నూతన వెలుగులను సంతోషాలను నింపాలని కోరారు. అదే విధంగా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ కూడా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# నడిగూడెం ఎంపీవో సస్పెన్షన్

**నడిగూడెం, జనవరి 13 ప్రభాతవార్త**

నడిగూడెం మండల పంచాయితీ అధికారి(ఎంపీవో) ఎర్ర లింగారెడ్డిని సస్పెన్షన్ చేస్తూ శుక్రవారం రాత్రి కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ ఇమామ్ తెలిపారు. కరివిరాల సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ ఎంపీవోపై పలు ఆరోపణలు చేస్తూ ఫిర్యాధు చేయడంతో సస్పెన్షన్ చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయితీలో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనుల నిధులకు సంబంధించి బిల్లులు ఎంపీవో నిలుపుదల చేయించారని ఆమె చేసిన ఫిరా ్యధులో పేర్కొన్నారు. అంతే కాకుండా ఆయన ప్రజాప్రతినిధి పట్ల అనుచితంగా ప్రవర్తించారని, పలు ఆరోపణలు చేస్తూ ఫిర్యాధు చేయగా కలెక్టర్ లింగారెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఎంపిడివో తెలిపారు.

# అన్ని వివరాలను పూర్తిగా పరిశీలించాలి

### అవసరమైతే డిక్లరేషన్ తీసుకోవాలి : కలెక్టర్

**నార్కట్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త**

ఓటర్ల నమోదు ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లను పూర్తిగా పరిశీలించి సమర్పించిన వివిరలు సరిగా ఉంటేనే ఓటరు జాబితాలో నమోదు చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. శనివారం మండల తహశిల్దార్ కేంద్రాన్ని ఆయన అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు ఉన్న వారి నుండి డిక్లరేషన్ తీసుకోవాలని సూచించారు. ఫారం 6, 7, 8 లను కూలంకశంగా వెరిఫై చేసి జాబితాను నిర్మించాలని అన్నారు. ఎటువంటి అవకతవకలు లేకుండా జాబితాను రూపొందించాలని అన్నారు. స్థానిక తహశిల్దార్ పద్మ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# న్యాయశాఖ ఉద్యోగులు అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నారు: జిల్లా జడ్జి ఎం.నాగరాజు




**నల్లగొండ అర్బన్, జనవరి 13, ప్రభాతవార్త:**

న్యాయశాఖ ఉద్యోగులు అకుంఠిత దీక్షతో పనిచేస్తు న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంపొందిస్తున్నారని జిల్లా జడ్జి ఎం.నాగరాజు పేర్కొన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు మాట్లాడుతూ కోర్టులోని ఉద్యోగులమంతా ఐక్యమత్యంగా పనిచేస్తే అందరికి న్యాయం త్వరగా జరుగుతుందన్నారు. నల్లగొండ జిల్లా కోర్టు ఉద్యోగుల పనితీరు చాలా బాగుందని హితాబు ఇచ్చారు. యువతరం నేటి పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. టీంవర్క్ సక్రమంగా ఉంటే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. ఉద్యోగులకు సర్వీస్ ప్రకారంగా పద్దతిగా ప్రమోషన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిపాలన అధికారి శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు పి.గణపతి, కార్యనిర్వహణ కార్యదర్శి ఎం.వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం. విద్యాసాగర్‌రెడ్డి, కోశాధికారి ఎండి లతీఫ్‌పాషా, ఉపాధ్యక్షులు ఆర్.గిరిధర్, నాయకులు రాంబాబు, జంగయ్య, సరిత, ఉష,కిరణ్, చిన్న మల్లయ్య, తిరుమలేష్ శివకుమార్ పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక ప్రజల అవస్థలు




### ఏడాది క్రితం నుంచి సేవలకు దూరం ప్రజల ఇబ్బందులను పట్టించుకొని అధికారులు

### నానా అవస్థలు పడుతున్న ప్రజలు

**చింతపల్లి ప్రభాతవార్త:**

చింతపల్లి మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఏడాది క్రితం నుంచి అవస్థలు పడుతున్నారు. చిన్నారులకు కొత్తగా ఆధార్ కార్డు దరఖాస్తు చేయాలన్నా, కొత్త పెళ్లి చేసుకొని వచ్చినవారి చిరునామా మార్పుతో పాటు, ఆధార్ కార్డులో తప్పోప్పుల సవరణకు మండలంలోని కుర్మేడు లేదా పక్క మండలం అయినా కొండమల్లేపల్లికు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నది. తీరా అక్కడికి వెళ్లాక ఇంటర్నెట్, ఇంతర సాంకేతిక సమస్యలతో పనులు జరగడం లేదని, అక్కడ పట్టణ ప్రజలతో పాటు, ఇతర మండలాల ప్రజలు కూడా రావడంతో రద్దీ నెలకొంటుందని ప్రజలు వాపోతున్నారు. గతంలో మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం ఉండేది. ఆధార్ కేంద్రాన్ని ఏడాది క్రితం సంబంధిత అధికారులు బ్లాక్ చేశారు. అప్పటి నుంచి మండల వాసులకు ఆధార్ సేవలు దూరమయ్యాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి: యనుగుల వెంకటేశ్వర్లు**

నా ఆధార్ కార్డులో పుట్టినతేదీ సవరించాల్సి ఉన్నది. అదేవిధంగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉన్నది. మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో 10,20 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన పరిస్థితి, అక్కడికి వెళ్లాక సర్వర్ రాకపోవడంతో సమయం, డబ్బు వృధా అవుతుంది. మండలంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి.

**గోవిందు రవి, చింతపల్లి**

మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు నానా ఇబ్బందులు ఎదురు కుంటున్నారు. తెల్లవారుజామున 5 గంటల నుండే కుర్మేడు, మల్లేపల్లి, దేవరకొండకు వెళ్లి నిల్చొని ఆధార్ సవరణకు వెళ్లిన తీరా సర్వర్ ప్రాబ్లమ్, తసమయం, డబ్బు వృధా అవుతున్నాయి. అధికారులు స్పందించి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేసి న్యాయం చేయగలరు.





# క్రీడలతోనే శారీరక, మానసిక ఆరోగ్యం

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

క్రీడలతోనే శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్ అన్నారు. శనివారం మండలంలోని గట్టు సింగారం గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ప్రథమ బహుమతి దక్కించుకున్న నూతనకల్లు జట్టుకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో శారీరకంగా మానసికంగా అభివృద్ధి జరుగుతుందని, క్రీడల వల్ల జాతీయ ఐక్యత స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేష్, రవీందర్, ధనుంజయ్, మండల అధ్యక్షులు కడియం సోమయ్య, కురాకుల వెంకన్న, పిట్టల అశోక్, చింతల రామకృష్ణ, రాచకొండ కృష్ణ, సుదర్శన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.